నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి®

20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

గురువారం 04-07-2024 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 79 రూ॥ 6.00




## ఆ తొమ్మిది మందిని తప్పించరా!

# కొండగట్టు "అంజన్న"సన్నిధిలో

# అక్రమార్కులు!



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

## "అంజన్న"కే "శఠగోపం పెట్టినా" వదిలేస్తారా.!

## "నేటిధాత్రి" చేతిలో "18 పేజీల" విజిలెన్స్ రిపోర్ట్..

- కొండగట్టుకు గ్రహణం పట్టిస్తున్న దుష్ట గ్రహాలు.!
- పదేళ్లయినా విజిలెన్స్ రిపోర్టును పట్టించుకోరా.!
- **దోషులని తేలినా తప్పించరా.!**



హైదరాబాద్,నేటిధాత్రి:

ప్రపంచంలోని కోట్లాది మంది హిందులలో ఒక్కొక్కరు ఎంతో మంది దేవుళ్లను కొలుస్తుంటారు. తమ ఇలవేల్పులుగా దేవుళ్లకు పూజలు నిర్వహిస్తుంటారు. మొత్తం హిందువులు ఆంజనేయ స్వామిని మాత్రం అందరూ కొలుస్తుంటారు. కారణం హనుమంతుడు ఆపద మొక్కులు తీర్చుతాడని నమ్మకం. భయం పోగడతాడని అంచెంచల విశ్వాసం. పిల్లలు పుట్టిన తర్వాత ఎలాంటి గాలి సోకుంగా, దిష్టి తగలకుండా, ఎలాంటి చెడు చూపులు ఆ పిల్లల మీద పడకుండా ఆంజనేయ స్వామి లాకెట్‌ను మెడలో వేస్తారు. ఆ పిల్లల ఆలనా,పాలన అంతా ఆ అంజన్న చూసుకుంటాడని ప్రగాఢంగా నమ్ముతారు. కేవలం మన దేశంలోనే వుండే హిందులే కాదు, ప్రపంచంలో వుండే హిందులంతా కొలిచే దైవం ఆంజనేయ

మిగతా 12లో

## నేటిధాత్రి కథనాలకు స్పందించిన "సర్కార్"







# రెవెన్యూ మంత్రి చేతిలో షేక్‌పేట్"327"లో "పైకి" సర్వే నెంబర్ "ఇంటెలిజెన్స్ రిపోర్ట్"

- గతంలో రెవిన్యూ డిపార్ట్మెంట్ లో "సెక్షన్ ఆఫీసర్" గా పనిచేసిన వ్యక్తి షేక్పేట్ "327 పైకి"సర్వే నెంబర్ "భూ కబ్జాకు" ములకారకుడు
- ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్న "327 పైకి" సర్వేనెంబర్ లోని అక్రమాల చిట్ట.!



- సొసైటీ చేతిలో మోసపోయి "నేటిధాత్రి" కార్యాలయానికి "క్యూ" కడుతున్న బాధితులు

**మీ "నేటిధాత్రి" లో ఎక్స్క్లూజివ్ గా**

నీతివంతమైన వార్తల నిజరూపం

నేటిధాత్రి ®

TELUGU DAILY

వసంతాల అక్షరోద్యమం

20 YEARS ANNIVERSARY

Scan QR to hear and read this news in our Netidhatri

Thurssday 04-7-2024 Page : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES Vol: 20 Issue: 70 Rs 6.00










# Reventh Reddy Administration is super



Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888

- Seventy marks for seven months rule
- Administration is moving with high speed
- Revanth concentrated on all sections welfare
- Double role as TCC President and Chief Minister
- He succeeded in bringing Congress into power
- Reasonable seats won in Parliament elections
- Inclusive and moving with strengthening the party
- Administration is moving in unique way
- Plans are preparing for the development of Telangana
- Continue to repay the loans taken by previous government
- Repair works of Kaleswaram going on war footing
- Creating confidence among youth
- Preparations are going on to make the state as health hub
- Moving towards loan waiver
- Stern action against corrupt practices
- Moving forward to implement six assurances
- Implementing development and welfare programmes in balancing manner





**HYDERABAD,NETIDHATHRI:**

As Chief Minister of Telangana, Revanth Reddy has successfully completed 7months of his rule. In this period no dissatisfaction is seen among the people and negativity is nowhere present, except the haste created by BRS. Revanth Reddy receiving appreciations from all section of people and as Chief Minister and TCC President he has been successful in running the administration as well as taking every care to prevent any dissatisfaction in the party fold. Like that his dual role became successful with careful steps taken on every aspect those projecting him as efficient leader in the party. We can say that he has been successful in balancing the rule and party administration. Till now there appears no displeasure among party leaders. Really speaking, everybody is well acquainted with the internal democracy in Congress party. All these things remain best examples for the efficiency of Revanth Reddy who brought the party into power with single handed during previous Assembly elections. He took total responsibility to bring the party into power and moved into the people to achieve his goal by announcing six guarantees. Entire Telangana society attracted towards the assurances given by Revanth Reddy and stood behind him with firmness. The secret deal between BJP and BRS caused some sort of damage to Congress causing to loss of some seats, even though it can be said that the people of Telangana gave respectable position for the leadership of Revanth Reddy in parliament elections. As Chief Minister he became successful during this seven months period, with concentrating on weeding out the corruption practices in the state. With inclusive nature making him successful in preventing any displeasure among the party leaders and no voice is raising against him among Congress top leaders. With the steps taken against the fraudulent activities, now number of corruption kings is being exposed. At the same time he is also very careful enough to implement welfare schemes without any interruption. During the period of previous government, employees were unable to take their salaries before 15th of every month. Now Revanth Government taking care of salary payments by 1st of every month. Those files pending in piles during last government tenure are now being cleared with utmost urgency.

Immediately after coming to power he released white paper on every department. He also exposed the corruption took place in purchasing of electricity. He became success in creating awareness among the people on how the previous government utilised Kaleswaram Projects as ATM. Now, correcting the mistakes committed by BRS government he is putting his every step in forward direction by implementing the assurances given by him during election campaign. Kaleswaram repair works successfully completed. Within three months of coming to power, parliament elections declared. Without any confusion, Revanth Reddy continued with balancing the administration and election campaign with utmost care against raising any problems. Even facing such pressure, he became successful to achieve eight Lok Sabha seats for Congress. Within the period of three months he has become successful in bringing Rs.40000crore worth investments into the state. In this same period he is also able to provide job opportunities for 30000 unemployed youth. He is going to announce mega DSC. Previous government conducted Group-I examinations for three times but got ridiculed. Now Revath Reddy successfully completed these examinations with smooth manner and the recruitment process held without causing any hassles. In previous occasions paper leaks occurred even in10th class examinations. Evaluation of papers was not done in proper way causing for the deaths of 20 Intermediate students. Now after advent of Revanth Sarkar there are no allegations on paper leakages and all examinations held in smooth way. At the same time results were also announced mean time so that government received wide spread appreciations from the people. Now the government is preparing itself to conduct Group-II examinations. Revanth took the elections as big task and became success. Like that now he considers the administration also one task and doing it with excellent manner. He is now focused on to put Telangana in the path of growth. At one side he has been implementing the 'Raitu Bharosa' and on the other taking steps to implement waiver of farmer loans. For this purpose he appointed one sub-committee with ministers. After receiving its report on 15th August the waiver of farmer loans will be implemented, revealed Revanth Reddy. During election campaign he successfully spread the information regarding six assurances among the masses.

He incorporated 13 issues in six assurances and attained the confidence of people. Now all of them are being implemented in Telangana. Free bus journey for women is being successfully implementing in the state. Opposition parties wanted to make this as issue and tried their level best to create flutter among the people but all of their efforts left in vain. The free bus service affects the livelihood of auto drivers and others who are in transport field, BRS extensively campaign on this issue during parliament elections but people didn't believe that party and gave their support to Congress. Revanth already issued orders to officials to take steps to implement the waiver of farming loans on 15th, August. In previous, KCR also gave assurance for waiver of loans, but forgotten it for ten years! If Revanth becomes success in implementing his assurance given on waiver of loans, there will be no problem for him to continue in power for next ten years. Loan is like heart burning issue for farmers and if waiver causes greatest relief for farmers. Then farmers never forget Revanth Reddy and keep him always in their hearts. Due to waiver of loans farmers will be able to get new loans. Since ten years they are eagerly waiting for this decision from the Government. Some officials have been continuing in their seats and indulging inordinate corruption. Now this government is continue to identify such officers and preparing to get them transferred to other places. Like that Chief Minister putting the administration on proper line and running the administration with jet speed.

నేటిధాత్రి

జిల్లాల అనుబంధం

04-07-2024 గురువారం

# 213 మంది ఖైదీలను తెలంగాణ ప్రభుత్వం క్షమాభిక్ష



**కాప్రా (చెర్లపల్లి), నేటిధాత్రి :**
తెలంగాణ వ్యాప్తంగా వివిధ జైళ్ళలో ఉన్న సత్ప్రవర్తన కలిగిన జీవిత ఖైదీలు మరియు దీర్ఘకాల జైలు శిక్ష అనుభవిస్తున్న 213 మంది ఖైదీలను తెలంగాణ ప్రభుత్వం క్షమాభిక్షపై ముందస్తుగా విడుదల చేసింది. ఈ కార్యక్రమాన్ని చర్లపల్లి కేంద్రకారాగారం నందు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జైళ్ళ శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా హాజరైనారు.
ఈ సందర్భంగా విడుదలవుతున్నటువంటి ఖైదీల అందరికి కేంద్రకారాగారం చర్లపల్లి నందు కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ అకెళ్ళ రాఘవేంద్ర మరియు ప్రముఖ సైకాలజిస్ట్ ఫ్యామిలీ కౌన్సిలర్ శ్రీమతి జాస్తి రాజేశ్వరి కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో జైళ్ళ శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా ఐపీఎస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజావాణి కార్యక్రమంలో కొంతమంది ఖైదీల బంధువులు ఖైదీల విడుదల గురించి ప్రభుత్వానికి విన్నవించడం జరిగిందని తదనుగుణంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హై కోర్ట్ జస్టిస్ లతో కూడిన ఉన్నత స్థాయి కమిటీని ముఖ్యమంత్రి ఏర్పాటు చేయడం జరిగిందని, జైళ్ళ శాఖ వారు రూపొందించిన ఖైదీల జాబితాలోని ప్రతి ఖైదీ కేసు వివరాలను కమిటీ నిశితంగా పరిశీలించి కేంద్ర రాష్ట్ర చట్టాలకు అనుగుణంగా ఆమోదించడం జరిగిందని తెలిపారు. స్క్రూటినీ కమిటీ ఆమోదించిన ఖైదీల జాబితాను అనంతరం ముఖ్యమంత్రి మరియు క్యాబినెట్ ఆమోదించిందని తెలిపారు. తదుపరి ప్రతిపాదనను గవర్నర్ కి సమర్పించి ఆమోదం పొందారు. తదనుగుణంగా మొత్తం 213 మంది ఖైదీలను విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను వెలువరించింది. అందులో 205 మంది జీవిత ఖైదీలు 8 మంది దీర్ఘకాలిక శిక్ష విధించబడినటువంటి ఖైదీలు 35 మంది మహిళా ఖైదీలు ఉన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రతిపాదనలను ఆమోదించిన గవర్నర్ కి డాక్టర్ సౌమ్యా మిశ్రా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రతిపాదనలు ఆమోదించి పంపిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, హోం సెక్రటరీ శ్రీ జితేందర్ కుమార్ కి ఆవిడ ధన్యవాదాలు తెలియజేశారు. ఈరోజు విడుదలవుతున్నటువంటి ఖైదీలు జైల్లో ఉన్న రోజులలో వివిధ రంగాల్లో వృత్తి విద్యా శిక్షణ, విద్యాభ్యాసం పొందడం జరిగిందని వారు ఆ శిక్షణ ఉపయోగించుకొని విడుదల అనంతర జీవితం లో సంతోషంగా జీవించాలని సమాజం పట్ల బాధ్యతతో నేర రహిత జీవితం గడపాలని, కొత్త జీవితాన్ని ప్రారంభించాలని ఆకాంక్షించారు. జైళ్ల శాఖ డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ హైదరాబాద్ రేంజ్ డాక్టర్ శ్రీనివాస్ , విడుదలవుతున్నటువంటి ఖైదీలచే సత్ప్రవర్తనతో చట్టాలకు లోబడి జీవిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. విడుదల అవుతున్న ఖైదీలు ప్రభుత్వం మరియు జైళ్ల శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన జాబ్ మేళాలో జైళ్ళ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న మైనేషన్ ఫ్యూయల్ స్టేషన్లలో మరియు పరిశ్రమలలో పనిచేయుటకు 70 మంది విడుదలవుతున్న ఖైదీలకు జాబ్ ఆఫర్ లెటర్ జైళ్ల శాఖ తరఫున డాక్టర్ సౌమ్య మిశ్రా అందజేశారు. మహిళా జైలు నుంచి విడుదలవుతున్నటువంటి ఎనిమిది మంది ఖైదీలకు ఉషా కుట్టు మిషన్లను వారు అందజేశారు.
ఈ సందర్భంగా జైళ్ళ శాక ఇన్స్పెక్టర్ జనరల్ అడ్మిన్ (అడ్మిన్) వై రాజేష్ , వెల్ఫేర్ ఐజి ఎన్ మురళి బాబు , వరంగల్ రేంజ్ డిఐజి ఎం సంపత్ ఖైదీలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్రకారాగారము హైదరాబాద్ పర్యవేక్షణ అధికారి నవాబ్ శివకుమార్ గౌడ్, మహిళా జైల్ పర్యవేక్షణ అధికారి లక్ష్మీ గోపీనాథ్, వరంగల్ ఓపెన్ జైలు పర్యవేక్షణ అధికారి కళాసాగర్ లు పాల్గొన్నారు. కార్యక్రమానికి సంధానకర్తగా చర్లపల్లి జైలు పర్యవేక్షణ అధికారి సంతోష్ కుమార్ రాయ్ వ్యవహరించారు. కార్యక్రమం లో వివిధ జైళ్లకు చెందిన అధికారులు, సిబ్బంది, ఖైదీల బందువులు పాల్గొన్నారు.

### వివిధ కారగారాల నుండి విడుదలైనటువంటి ఖైదీల వివరాలు :

కేంద్రకారాగారం చర్లపల్లి 61, కేంద్రకారకారము హైదరాబాద్ 27, కేంద్ర కార్యాలయం వరంగల్ 20, ఖైదీల వ్యవసాయ క్షేత్రం చర్లపల్లి 31, ప్రత్యేక మహిళా కారాగారము హైదరాబాద్ 35, కేంద్రకారాగారము సంగారెడ్డి 1, కేంద్ర కారాగారం నిజామాబాద్ 15, జిల్లా జైలు మహబూబ్నగర్ 02, జిల్లా జైలు ఆదిలాబాద్ 03, ఇలా జైలు కరీంనగర్ 7, జిల్లా జైలు ఖమ్మం 04, స్పెషల్ సబ్ జైల్ ఆసిఫాబాద్ 03, డిస్టిక్ జైల్ నల్గొండ 04.

# కాళేశ్వరం హుండీ ఆదాయం 21 లక్షలు



**మహాదేవపూర్ - నేటిధాత్రి:**
పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి దేవస్థానం ఆలయ హుండీ ఆదాయం ఏడు రోజులకు గాని 21,4464 రూపాలు వచ్చాయని ఆలయ అధికారి మారుతి తెలిపారు. బుధవారం రోజున గత ఏడు రోజుల నుండి భక్తులు స్వామివారి కి అందించిన కానుకలకు సంబంధించి హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, ఉండి లెక్కింపు కార్యక్రమం ఈవో ప్రసాద్ పర్యవేక్షణలో నిర్వహించడం జరిగిందని, ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులతో పాటు అన్నమాచార్య రాజరాజేశ్వర సేవా సమితి సభ్యులు పాల్గొనడం జరిగిందని ఈవో మారుతి తెలిపారు.

# వైద్య సహాయానికి జయశంకర్ చేయూత



**మహాదేవపూర్ -నేటిధాత్రి:**
ప్రమాదవశాత్తు బిల్డింగ్ పై నుండి పడి వెన్నుపూస విరిగి పంచానికి పరిమితమైన పేద కుటుంబానికి జయశంకర్ ఫౌండేషన్ చేయూతనందిస్తూ 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించింది. బుధవారం రోజు ఫౌండేషన్ చైర్మన్ ఐలి మారుతి ప్రెసిడెంట్ పోచన్న, జిల్లాలోని మొగుళ్లపల్లి మండలం ఇస్సిపేట గ్రామానికి చెందిన గుడిపాక అనిల్, గత సంవత్సరం నుండి వెన్నుపూస విరగడంతో మంచానికి పరిమితం కావడంతో భార్య కూలి పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తుంది, వీరికి ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. ఆర్థిక స్తోమత లేకపోవడంతో చికిత్స కూడా చేసుకునే పరిస్థితి లేదు. సమాచారం తెలుసుకున్న జయశంకర్ ఫౌండేషన్ అనిల్ కుమార్ ఇంటికి వెళ్లి ఆర్థిక సహాయంతో పాటు నిత్యవసర వర్తిస్తువులను అందజేసి మెరుగైన చికిత్సకు సహాయంగా ఉంటామని భరోసా కల్పించడం జరిగింది. అలాగే పలువురు అనారోగ్యాలతో బాధపడుతున్న కుటుంబాలను కూడా పరామర్శించారు ఫౌండేషన్ చైర్మన్ ప్రెసిడెంట్ తోపాటు మండల ఇన్చార్జి ఫౌండేషన్ సభ్యులు ఉన్నారు.

# కుక్కల దాడిలో వృద్ధ దంపతులకు తీవ్ర గాయాలు



**జమ్మికుంట, నేటిధాత్రి :**
జమ్మికుంట మండల పరిధిలోని నాగారం గ్రామంలో బుధవారం రోజున ఉదయం సుమారు నాలుగు గంటల ప్రాంతంలో రామ కనకమ్మ. 75 సంవత్సరాలు రామ బోషయ్య 80 సంవత్సరాలు గల వృద్ధ దంపతులు నాగారం గ్రామంలో నివసిస్తున్నారు. గత కొంతకాలంగా రామ్ కనకమ్మ. అనారోగ్యం పాలై మంచానికె. పరిమితమయింది, ఇట్టి క్రమంలో బుధవారం ఉదయం. ఇంట్లో పడుకొని ఉన్న వృద్ధ దంపతుల మీద వీధి కుక్కలు ఒకసారిగా దాడి చేశాయి. ఈ దాడిలో రామ కనకమ్మ కాలుకు పెద్ద గాయాలయ్యాయి, ఉదయం విషయం తెలుసుకున్న గ్రామస్తులు జమ్మికుంట 108 అంబులెన్స్ సర్వీస్ కు సమాచారం అందించడంతో హుటాహుటిన 108 అంబులెన్స్ సర్వీస్ నాగారం గ్రామానికి చేరుకొని ప్రథమ చికిత్స చేసిన అనంతరం వృద్ధ దంపతులను హుజరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**శాయంపేట, నేటిధాత్రి:**
సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన తప్పనిసరిగా ఉండాలని ఎస్సై సూచిం చారు. మండలంలోని ఎంజె పి పాఠశాలలో సైబర్ క్రైమ్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించి రోజురోజుకు పెరుగుతున్న సైబర్ క్రైమ్ నేరాల దృష్ట్యా, శాయంపేట మండల ప్రజలకు తెలవడం కోసం ఆన్లైన్ లోనైనా ఫోన్లోనైనా ఎవరైనా మాయమాటలు చెప్పి డబ్బులు పంపమని లేదా ఓ టీపీ చెప్పమని లేదా ఏదైనా లింకు క్లిక్ చేయమని అడిగితే వారు చెప్పినట్టు మీరు చేస్తే మీ బ్యాంక్ ఖాతాలోని డబ్బులు క్షణాల్లో మటుమాయం చేస్తారు. కావున మొబైల్ ఫోన్ వాడేటప్పుడు చాలా జాగ్రత్తగా వాడగలరు. ఎవరైనా సైబర్ నేరాలకు గురి అయి డబ్బులు పోగొట్టుకున్నట్లయితే, 1930 అను నెంబర్ కు కాల్ చేసి మీరు వివరాలు చెప్పినట్టు అయితే సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ ద్వారా మీ బ్యాంకు ఖాతా నుంచి వేరే బ్యాంక్ ఖాతాకు డబ్బులు వెళ్లిన బ్యాంక్ అకౌంట్ హోల్డ్ అయ్యి మరల మీ డబ్బులు మీకు వస్తాయి. ఇలాంటి వాటిపై అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ,విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- నూతన ఎరువుల గోదాం,గ్రామైక్య మహిళా సంఘం ప్రారంభించిన ప్రభుత్వ విప్
- కలికోట సూరమ్మ ప్రాజెక్టు పూర్తి చేస్తాం
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...



**కథలాపూర్, నేటిధాత్రి :**
రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు.. బుధవారం కథలాపూర్ మండలం అంబారిపేట గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి. భూషణ్రావుపేట వారి ఆధ్వర్యంలో నిర్మించిన ఎరువుల గోదాం ను, గంభీర్ పూర్ గ్రామంలో గ్రామైక్య మహిళా సంఘం భవనాన్ని స్థానిక నాయకులతో కలసి ప్రారంభించారు.
వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లోనే రైతులకు మేలు జరుగుతుందని రైతు సంక్షేమం పై కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు పోతుంది అన్నారు. రైతులకు ఉపయోగపడే విధంగా నూతన ఎరువులకు పోదాం నిర్మాణం చేపట్టి దానిని అందుబాటులో చేయండి తీసుకువచ్చి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వరి ఉత్పత్తితో పాటు వాణిజ్య పంటలలో మన దేశం, తెలంగాణ ప్రాంతం పెట్టింది పేరుగా నిలవడం మనకు గర్వకారణం అన్నారు..ప్రభుత్వం రైతులకు ముద్దు ధర కల్పిస్తోందన్నారు.ప్రభుత్వాలు మారిన ప్రజా సంక్షేమం రైతుల ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని రైతుల కోసం పాటుపడతామన్నారు. 2008 లో మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు ఏకకాలంలో రైతులకు 68 వేల కోట్లు రుణమాఫీ చేశామని మళ్ళీ ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీతో రాష్ట్రంలో 31 వేల కోట్లు చేయడం జరుగుతుందని అన్నారు. రైతు భరోసా కోసం రైతుల నుండి అభిప్రాయ సేకరణ నిర్వహించడం జరుగుతుందని,రైతు బంధును రైతు భరోసాగా పేరు మార్చామని గతంలో గుట్టలకు రియల్ ఎస్టేట్ వెంచర్లకు రైతు బంధు ఇచ్చారని కానీ ఇప్పుడు నిజమైన రైతులకు ఇస్తామని, దానికోసం రాష్ట్రప్రభుత్వం ఉప సంఘం వేసిందన్నారు.. రైతులకు శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వార రైతులకు సాగు నీరు అందించే లక్ష్యం పెట్టుకుంది అన్నారు.గతంలో ప్రతిపక్ష నేత గా అనేక ఆందోళనలు చేసిన వాడిగా నేడు ప్రజా ఆశీర్వాదంతో శాసనసభ్యుడిగాగెలుపొందనని కథలాపూర్ భీమారం మేడిపల్లి మేడిపల్లి మండలాలకు త్రాగు సాగు నిరం అందించే కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్టును త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. ఇప్పటికే కాల్వల సర్వే పూర్తయిందని త్వరలోనే పనులు ప్రారంభమవుతాయి అన్నారు.. గత అసెంబ్లీ సమావేశాల్లో మన ప్రాంతం తరపున కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్ట్ ఆవశ్యకతను అసెంబ్లీలో ప్రస్తావించాను అన్నారు. రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత క్రమంలో పూర్తిచేసే తొమ్మిది ప్రాజెక్టుల్లో కలిగుట సూరమ్మ చెరువు ప్రాజెక్టు ఒకటి అన్నారు. రాళ్ల ప్రాజెక్టు పై అధికారులతో చర్చలు జరుగుతున్నట్లు పేర్కొన్నారు.. కథలాపూర్ మండల పరిధిలోని అన్ని లింక్ రోడ్లను త్వరలోనే పూర్తి చేస్తామన్నారు..రాజకీయాలకతీతంగా మన ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్దాం అన్నారు...

# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కొత్త చట్టం ప్రకారం క్రిమినల్ కేసు

## బీఎన్ఎస్ యాక్టులో కేసు నమోదు అయిన మొట్టమొదటి ఎమ్మెల్యే



**హుజురాబాద్, నేటిధాత్రి :**
నిన్న జడ్పీ సమావేశంలో ఎమ్మెల్యే వ్యవహారించిన తీరుపై జెడ్పీ సఈవో ఫిర్యాదు చేయగా కొత్త చట్టం ప్రకారం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై క్రిమినల్ కేసు నమోదు అయింది. కలెక్టర్ పమేలా సత్పతి బయటికి వెళ్ళే సమయంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అడ్డుకుని బైఠాయించారు. దీంతో అధికారుల విధులకు ఆటకం కలిగించారని ఆరోపిస్తూ స్థానిక వన్ టౌన్ పోలీసులకు జడ్పీ సీఈవో నిన్న రాత్రి ఫిర్యాదు చేయ దంతో భారత్ న్యాయ్ సంహిత యాక్ట్ ప్రకారం సెక్షన్ 221,126 (2ఊ కేసు నమోదు చేశారు. బిఎన్ఎస్ చట్టం అమలులోకి వచ్చిన రెండవ రోజే కౌశిక్ రెడ్డి పై క్రిమినల్ కేసు నమోదు కావడం అందులో ఎమ్మెల్యే పై మొట్టమొదటి కేసు నమోదు కావడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగిస్తుంది. అయితే వీరంతా జిల్లాకు చెందిన మంత్రి ఒత్తిడి ఉన్నట్లుగా ప్రచారం జరుగుతుంది ఏది ఏమైనా ఒక ఎమ్మెల్యేపై అధికారులు కేసు పెట్టే సాహసం చేయడం చర్చనీయ అంశంగా మారింది.

# ఘనంగా ఎంపీటీసీల పదవీ విరమణ సన్మాన కార్యక్రమం



**జైపూర్, నేటిధాత్రి :**
జైపూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో బుధవారం రోజున గత స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని అన్ని ప్రాదేశిక నియోజక వర్గం లలో ఎంపీటీసీలుగా, ఎంపీపీగా, జడ్పిటిసిగా, గెలిచిన సభ్యుల ఐదు సంవత్సరాల పదవి కాలం నేటితో పూర్తి కావడంతో వారికి పదవి విరమణ వీడ్కోలు కార్యక్రమం జైపూర్ ఎంపీడీవో సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ పాలనలో మీ పరిధిలోని గ్రామాలు చాలా అభివృద్ధి చెందినావాని అన్నారు. అందరు కూడా అవకాశం ఉంటే పదవి ఉన్నా లేకున్నా మీ మీ గ్రామాల అభివృద్ధిలో మీ ప్రజల అభివృద్ధిలో నిరంతరం కృషి చేయాలని తెలియజేశారు. అలాగే జెడ్పిటిసి మేడి సునీత, ఎంపీపీ గొదరి రమాదేవి, ఎంపీటీసీలు అందరూ గడిచిన ఐదు సంవత్సరాలలో తాము చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వారు అనుభవించిన కష్ట నష్టాలను చెప్పుకున్నారు. ఈ కార్యక్రమం అనంతరం ఆయా గ్రామాల ప్రజలు నాయకులు ఆయా గ్రామాల ఎంపీటీసీలను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ వివిధ గ్రామ పంచాయతీల కార్యదర్శులు మండల అభివృద్ధి కార్యాలయ సిబ్బంది,కాంగ్రెస్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఫయాజుద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి రిక్కుల శ్రీనివాస రెడ్డి ,నాయకులు లక్ష్మణ్,సురేందర్ రెడ్డి, సమ్మయ్య,రవి తిరుపతి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన స్టేషన్ ఆఫీసర్గా (ఎస్హెచ్ఓ)గా బాధ్యతలు చేపట్టిన కొత్తపల్లి ముత్తు



**కూకట్పల్లి, నేటిధాత్రి :**
కుకట్ పల్లి పోలీసు స్టేషన్ నూతన స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా భాధ్యతలు స్వీకరించిన కొత్తపల్లి ముత్తు వారిని రెయిన్బో విస్టాస్ రాక్ గార్డెన్ అసోసి యేషన్ తరుపున బుధవారం రోజు అధ్యక్షులు బండి.మధుసూదనరెడ్డి, సంఘ సభ్యులు రామ్,ప్రమోద్ రెడ్డి, ప్రసాద్,శ్రీపాద్,పూసపాటి దీప్తిలు మర్యా దపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అందజేయడం జరిగినది.

# గ్రామాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి

## గుడివాడ శ్రీహరి మంగపేట మండలం బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్



**మంగపేట, నేటిధాత్రి :**
ములుగు జిల్లా మంగపేట మండలంలో గల గ్రామాలల్లో వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు పడకుండా వైద్య సిబ్బంది ముందస్తు జాగ్రత్తలు తీసుకోని గ్రామాలల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చెయ్యాలని బీఆర్ఎస్ మంగపేట మండలం సోషల్ మీడియా ఇన్చార్జి గుడివాడ శ్రీహరి అన్నారు. వారు మాట్లాడుతూ.వర్షాకాలం వచ్చింది అంటేనే గ్రామాలల్లో సీజనల్ వ్యాధులు మలేరియా,డెంగ్యూ జబ్బులు విజృంభిస్తాయని అన్నారు. గ్రామాలల్లో ప్రజలు జబ్బుల బారిన పడకుండా వైద్య శిబిరాలు గ్రామల్లో ఏర్పాటు చేయాలని అన్నారు. ఇప్పటికే వైద్య శిబిరాలు ఏర్పాటు చెయ్యక గ్రామల్లో ఉన్న ప్రజలు జబ్బుల బారిన పడి ఆర్ఎంపి వైద్యుల వద్ద,ప్రైవేట్ హాస్పటల్లో వేలకు వేల రూపాయలు ప్రజలు ఖర్చు చేసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వ అధికారులు స్పందించి వెంటనే ప్రతి గ్రామం లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి,వైద్య పరీక్షలు నిర్వహించి ప్రజలకు మందులు అందించి ప్రజలు వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల పడకుండా కాపడాలని అన్నారు.

# ఎలక్ట్రికల్ స్కూటీ షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్



**భూపాలపల్లి, నేటిధాత్రి :**
భూపాలపల్లి పట్టణంలోని ప్రధాన రోడ్డులో నూతన %ూణమీ% ఎలక్ట్రికల్ స్కూటీ షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి ఎలక్ట్రికల్ స్కూటీ షోరూం ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు.

# నేడు జరిగే విద్యాసంస్థల బంద్ను విజయవంతం చేయండి

## పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్



**గుండాల (భద్రాద్రికొత్తగూడెం జిల్లా),నేటిధాత్రి :**
ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించాల్సిన నేషనల్ ఎలిజిబిలిటీ ఎంట్రన్స్ టెస్ట్( నీట్) ద్వారా ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సులు చేయుటకు అర్హతగా నిర్వహించాల్సిన పరీక్ష పేపర్ లీక్ చేసి విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం ఆటలాడుతుందని ప్రగతిశీల యువ జన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్ అన్నారు . నీట్ పరీక్షలను మళ్లీ నిర్వహించాలని,ఎన్టిఏను రద్దు చేయాలని ,నీట్ పరీక్షలు నిర్వహించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకే ఇవ్వాలని తదితర డిమాండ్ల సాధన కొరకు దేశవ్యాప్తంగా విద్యార్థి, యువజన సంఘాలు జులై 4వ తేదీన భారత్ బంద్ చేయాలని నిర్ణయించాయని, బంద్ విజయవంతనికి ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు సహకరించాలని వారు కోరారు. భారత్ బంద్ లో విద్యార్థి, యువజన సంఘాల నాయకులు చురుకైన పాత్ర పోషించాలని వారు పిలుపునిచ్చారు.

# సెమ్స్ ఒలంపియాడ్ విజేతలకు బహుమతుల ప్రధానం



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:**
రామకృష్ణాపూర్ పట్టణంలోని తవక్కల్ విద్యాసంస్థల విద్యార్థులు గత సంవత్సరంలో నిర్వహించిన సెమ్స్ ఒలంపియాడ్ పరీక్షలలో జాతీయస్థాయిలో మొదటి ర్యాంకులు సాధించడంతో బుధవారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో బహుమతుల ప్రదానం చేశారు. జే అంబిక, సాత్విక్ వర్మ, హర్షిత్, మలిహా అంజూమ్ లకు గోల్డ్ మెడల్ తో పాటు క్యాష్ అవార్డులు, సర్టిఫికెట్లు అందజేసినట్లు తవక్కల్ విద్యాసంస్థల అధినేత అబ్దుల్ అజీజ్ తెలిపారు. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముద్దమందారం సినీ హీరో ప్రదీప్, సెమ్స్ ఒలంపియాడ్ కన్వీనర్ ఏఆర్సి రెడ్డి, ట్రస్మ స్టేట్ సెక్రటరీ ఎస్ఎన్ రెడ్డి లు పాల్గొన్నారు.

# పట్టణ అధ్యక్షుడు దేవన్ బర్త్ డే శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జీఎస్సార్



**భూపాలపల్లి, నేటిధాత్రి :**
భూపాలపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేతలు నిర్వహించిన బర్త్ డే వేడుకల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే కేక్ కట్ చేసి ఇస్లావత్ దేవనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్న అన్నారు ఈ కార్యక్రమంలో పిప్పల రాజేందర్ దాట్ల శ్రీనివాస్ సాంబమూర్తి అశోక్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
04-07-2024 గురువారం

# సీపీని కలిసిన ఆత్మకూరు సీఐ సంతోష్



**నేటిధాత్రి, వరంగల్ :**
వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇటీవల జరిగిన బదిలీల్లో బాగంగా, ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ కు నూతన ఇన్స్ స్పెక్టర్ గా సంతోష్ వచ్చారు. నూతన సీఐ గా బాధ్యతలు చేపట్టిన సంతోష్, బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పాగుచ్చాలను అందజేశారు. నీజాయితీ విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలందించాలని పోలీస్ కమిషనర్ నూతన ఇన్స్ స్పెక్టర్ కు తెలిపారు.



ఆర్పీని పరామరించిన మహిళా సంఘ సభ్యులు, ఆర్పీలు

# మహిళా ఆర్పీ ఆత్మహత్యాయత్నం

- వరంగల్ తూర్పులో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన
- తన గ్రూపులో ఉన్న సభ్యురాలు లోన్ తీసుకొని కట్టకపోవడంతో మనస్థాపానికి గురైన ఆర్పీ?
- రమేష్ అనే అధికారి సభ్యులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆర్పీ ఆవేదన
- సదరు ఆర్పీ గ్రూపులో ఉన్న మహిళ లోన్ తీసుకొని డబ్బులు కట్టకపోవడం కరెక్టా అని ప్రశ్నిస్తున్న ఆర్పీ కుటుంబ సభ్యులు?

**నేటిధాత్రి, వరంగల్ తూర్పు :**
వరంగల్ తూర్పులో, మహిళా ఆర్పీ (రిసోర్స్ పర్సన్) మనస్థాపంతో ఆత్మహత్యయత్నానికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆర్పీ కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.., కాశీబుగ్గకు చెందిన తోట రాణి అనే మహిళ, ఆర్పీగా విధులు నిర్వహిస్తున్నారు. తన సంఘం తరపున ఏడున్నర లక్షల రూపాయల రుణం తీసుకున్నారు. ఆమె గ్రూపులో ఒక సభ్యురాలు తన వాటా చెల్లించట్లేదు. సంఘ సభ్యుల విజ్ఞప్తి మేరకు ఆమె వన్ టైం సెటిల్మెంట్ కు ప్రయత్నించగా, రమేష్ అనే అధికారి అడ్డు పడుతున్నాడని ఆవేదన చెందుతున్నారు. ఈ అధికారి కావాలనే కక్షతో సమస్య పరిష్కారం కాకుండా జాప్యం చేస్తున్నారని, తద్వారా తనకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని భావించిన ఆర్పీ మనస్తాపంతో తన ఇంట్లో మందు బిళ్ళలు మింగింది. గమనించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగా ఉంది. తోటి ఆర్పీలు, సభ్యులు, వివిధ సంఘాల మహిళలు ఆమెను పరామర్శించారు. గ్రూపు మొత్తానికి కలిపి తీసుకున్న రుణం ఏడున్నర లక్షలు అయితే అందులో ఒక సభ్యురాలు తన వాటా చెల్లించలేదు కనుక బ్యాంకు వాళ్ళతో మాట్లాడుకుని సెట్ చేసుకోవాలని అనుకున్న ఆమెకు, మిగతా సభ్యులను రమేష్ అనే అధికారి ఆఫీసుకు పిలిపించుకొని, తనకు సంబంధం లేని విషయంలో ఇలా మీరు వన్ టైం షెడ్యూల్ చేసుకుంటే మీకు మున్ముందు ఇబ్బందులు అవుతాయి అని, తోటి సభ్యులకు లేనిపోని మాటలు చెప్పి భయ భ్రాంతులకు గురి చేసినట్లు సదరు ఆర్పి ఆవేదన. అధికారుల అతి చొరవతో చాలా మంది ఆర్పిలు వారి సమస్యలు బయటకు చెప్పుకోలేక పోతున్నారు అనేది తెలుస్తోంది.
ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని మహిళా సంఘాల ఆర్పిలు, సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

# ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ



**నడికూడ, నేటిధాత్రి:**
ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి నడికూడ మండల ఇన్చార్జి ఏకుశంకర్ మాదిగ ఆధ్వర్యంలో మండలంలోని వరికోల్ గ్రామంలో నూతన ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ నిర్మాణం అధ్యక్షునిగా రామంచ నరేష్ మాదిగను, అధికార ప్రతినిధిగా రామంచ రాజ మాదిగ, ఉపాధ్యక్షులుగా దొగ్గెల అశోక్ మాదిగ, నేరెళ్ల కరుణాకర్ మాదిగ,ప్రధాన కార్యదర్శిగా రామంచ మహేందర్ మాదిగ, కార్యదర్శిలుగా రామంచ రాజు మాదిగ దోగ్గేల కుమారస్వామి(లడ్డు)మాదిగ, ప్రచార కార్యదర్శిగా రామంచ అజయ్ మాదిగ, కోశాధికారిగా దొగ్గల కుమార్ మాదిగ, గౌరవ సలహాదారులుగా దొగ్గల కుమారస్వామి మాదిగ, కొమరయ్య మాదిగ,కుమార్ మాదిగలు కార్యవర్గసభ్యులుగా రామంచ చంటి మాదిగ, దొగ్గల లెనిన్ మాదిగ, రామంచగణేష్ మాదిగ,దొగ్గల కుమార్ మాదిగ,దొగ్గల రాజు మాదిగ,దొగ్గల దిలీప్ మాదిగ, రామంచ చందు మాదిగలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది,అనంతరం మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నూతన కమిటీల నిర్మాణం చేపట్టడం, మాదిగ యువకులను మేధావులను చైతన్య పరుస్తూ మాదిగలు ఆర్థికంగా ఎదగాలంటే ఎస్సి ఏబిసిడి వర్గీకరణ ఒకటే మూలసూత్రమని రాబోయే రోజుల్లో వర్గీకరణ ఫలాలను కచ్చితంగా సాధించుకొని తీరుతామని మన మాదిగ జాతి ఎస్సీ ఉపకులాల బిడ్డలకు వైద్య,ఉద్యోగ,విద్య, రాజకీయ సంక్షేమ తరంగాల్లో ప్రతి కుటుంబం వరకు చేరేదాకా తమవంతు కర్తవ్యం గా మాదిగలు చిత్తశుద్ధితో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో మాదిగ రక్త బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# అడిషనల్ కమిషనర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన ఉద్యోగులు



**నేటిధాత్రి, వరంగల్ :**
వరంగల్ మహానగర పాలక సంస్థలో, అడిషనల్ కమిషనర్ %ఒ% సెక్రటరీ గా బాధ్యతలు చేపట్టిన, కాశిబుగ్గ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కృష్ణరెడ్డి ని మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందచేసిన వరంగల్ మినిస్టీరియల్ ఉద్యోగులు. అడిషనల్ కమిషనర్ ను కలిసిన వారిలో సూపరింటెండెంట్ బాకం సంతోష్ కుమార్, రావుల ఆనంద్ కుమార్, ఉమా దేవేందర్, హబీబ్ పాషా, రామకృష్ణా, బండారు రవికుమార్, సీనియర్ జూనియర్ అసిస్టెంట్ లు అయిత సుఖధ, చీకటి గిరిబాబు, సునీల్, సందీప్, అనీల్ కుమార్, సూర్యనారాయణ, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ సమస్యలపై ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేత



**శాయంపేట, నేటిధాత్రి:**
శాయంపేట మండల కేంద్రంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి లడే శివ ఆధ్వర్యంలో నిరుద్యోగ సమస్యలపై ఎమ్మార్వోకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు తీగల భరత్ గౌడ్ విచ్చేశారుఆయనమాట్లాడుతూ నీళ్ళు - నిధులు - నియా మకాలు అంటూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నాటి నుంచి నేటి వరకు నియామకాల విషయంలో నిరుద్యోగులు మోసానికి గురవుతున్నారనేది జగమెరిగిన సత్యం. గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు మొండి చెయ్యి చూపించినట్లుగానే కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పంథాలో నడుస్తూ హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తుంది. ఈ మోసాలను ఎండగడుతూ తెలంగాణ యువత తరపున, నిరుద్యోగుల తరపున బీజేవైఎం గత కొన్ని సంవత్స రాలుగా పోరాటాలు చేస్తూనే ఉంది. అయినప్పటికీ ఈ నియంతృత్వ ప్రభుత్వం కనీస స్పందన లేకుండా కాలం గడుపుతుంది. నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుంది. కావున మీరైనా ఈ నిరుద్యోగ సమస్యలను జిల్లా కలెక్టర్ గారి వద్దకు తీసుకెళ్ళమని వినతి పత్రం అందజేశారు.
బీజేవైఎం రాష్ట్ర శాఖ నిరుద్యోగుల సమస్యలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న ప్రధాన అంశాలు గ్రూప్ వన్ ప్రిలిమ్స్ లో 1:100 ప్రకారం క్వాలిఫై చేయాలి,గ్రూప్ - 2, గ్రూప్ - 3 నోటిఫికేషన్లలో అదనంగా పోస్టులను పెంచాలి,25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించాలి, ప్రస్తుత డీఎస్సీ పరీక్ష తేదీలను మార్పు చేసి నూతన తేదీలను ప్రకటించాలి,అన్ని నియా మకాల్లో మహిళా అభ్యర్థులకు 33% రిజర్వేషన్ కేటా యించాలి.పోలీసు కానిస్టేబుల్ నియామకాల్లో అభ్యర్థులకు అన్యాయం చేస్తున్న %+.వా. చీశీ%. 46ను వెంటనే రద్దు చేయాలి,
జాబ్ క్యాలెండర్ ను వెంటనే విడుదల చేయాలి. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు రాయ రాకుల మొగిలి ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి భూత అధ్యక్షులు బాసాని నవీన్ కోమటి రాజశేఖర్ కడారి చంద్రమౌళి తదితరులున్నారు.

# బొగ్గు గనుల వేలం పాటలను రద్దు చేయాలి

## సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్



**నర్సంపేట, నేటిధాత్రి :**
కేంద్రంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడవసారి అధికారం చేపట్టిన తర్వాత 60 బొగ్గు బ్లాక్‌లను వేలం వేయడానికి నిర్ణయం తీసుకొని ప్రైవేటు వ్యక్తులకు బొగ్గు గనులు అప్పజెప్పడానికి చేసే ప్రయత్నం సింగరేణి సంస్థకు తీరని నష్టమని ఈ నేపథ్యంలో వెంటనే బొగ్గు గనుల వేలం పాటలను రద్దు చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ డిమాండ్ చేశారు. బొగ్గు గను లను నమ్ముకుని జీవనం సాగిస్తున్న గని కార్మికుల ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఇలాంటి కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబించే బిజెపి విధానాలను ఎండగట్టేందుకు కార్మికులందరూ ఏకం కావాలని అన్నారు. అన్ని వామపక్ష పార్టీలు ముక్తకంఠంతో ఖండిస్తున్న ప్రభుత్వాలు పేడచేవిన పెడతా ఉన్నాయని బొగ్గు గనుల వేలం ఆపేంతవరకు తీవ్రమైన పోరాటాలు సాగిస్తామని చెప్పారు. ఎన్నికలకు ముందు బొగ్గు గనులను ప్రైవేటుపరం చేయమని తెలంగాణకు గుండెకాయ లాంటి సింగరేణి సంస్థను కాపాడుకుంటా%శీ% మని మాటలు చెప్పిన బిజెపి నాయకులు నేడు పల్లెతూ మాట కూడా మాట్లాడకుండా మౌనంగా ఉండడం సిగ్గుచేటని పేర్కొన్నారు. అందుకు ఈనెల 5 న రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను నిర్వహించి నిరసన వ్యక్తం చేయాలని పంజాల రమేష్ పిలుపునిచ్చారు.

# పేద విద్యార్థులకు అండగా ఏసీపీ కిషోర్ కుమార్



**పరకాల, నేటిధాత్రి :**
జనగామ జిల్లా,కొడకండ్ల మండల మండల కేంద్రానికి చెందిన కొలిపాక మన్విత్ పేదరికంలో ఉండి ఉన్నత విద్యను ఒక ప్రైవేట్ కళాశాలలో అభ్యసించడం జరు గుతుంది. కాలేజ్ ఫీజు కట్టలేని పరిస్థితుల్లో ఉన్న అట్టి విషయాన్ని వాట్సాప్ మెసేజ్ ద్వారా పరకాల ఏసీపీ ఏదుల కిషోర్ కుమార్‌కి తెలపగానే వెంటనే స్పందించి సామాజీక స్పృహతో ఆ పేదింటి విద్యార్థికి అమ్మ నాన్న చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్,పరకాల ఏసిపి కిషోర్ కుమార్ 15,000 అందించి కొండంత ధైర్యాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మ నాన్న చారిటబుల్ ట్రస్ట్ సెక్రెటరీ చాతల్ల వేణుగోపాల్,తల్లి భవాని తదితరులు పాల్గొన్నారు.

# అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యంకల్పించాలి

## ఏఐఎఫ్డిఎస్ ఆధ్వర్యంలో డిపో మేనేజర్ కు వినతి పత్రం.



**నర్సంపేట, నేటిధాత్రి :**
నర్సంపేట డివిజన్ పరిధిలో ఉన్న గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని నర్సంపేట బస్ డిపో మేనేజర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఏఐఎఫ్డీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను రమేష్ మాట్లాడుతూ డివిజన్ లోని పాలు గ్రామాలకు పల్లె వెలుగు బస్సు బంద్ చేయడంతో పాఠశాలలకు, కాలేజీలకు వెళ్లే విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని అన్నారు. నల్లబెల్లి మండలంలో ముంచింపుల, రంగాపురం,నంది గామ, రేలకుంట, ధర్మరపల్లి ,లెంకపల్లి బుచ్చిరెడ్డి పల్లె గ్రామాలకు, చెన్నారావుపేట మండలంలోని సూర్యాపేట తండా, గొల్లభామతండా, గొల్లపల్లి శంకర తండా, జల్లితండాలకు అలాగే నెక్కొండ మండలలో సూరిపెల్లి, చిన్నకోర్పోలు, పంతులుతండా, లింగగిరి శివారుతండాలకు బస్సు సౌకర్యాలు లేక కాలీ నడకన వస్తు పాఠశాలలకు కాలేజీలకు వెళ్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. వెంటనే నర్సంపేట డిపో మేనేజర్ స్పందించి నర్సంపేట డివిజన్ పరిధిలో ఉన్న గ్రామాలలో బస్సు సౌకర్యం కల్పించి విద్యార్థులను ఆదుకోవాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట డివిజన్ ప్రధాన కార్యదర్శి మార్త నాగరాజు కల్లపెల్లి రాకేష్, సాంబారి అజయ్, కె అజిత్, విజయ్, గౌతమ్, రాకేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ సంచుల వాడకం మానవాళికి ప్రమాదం



**నర్సంపేట (టౌన్), నేటిధాత్రి :**
ప్లాస్టిక్ సంచుల వాడకం మానవాళి మనుగడకు పెను ప్రమాదమని స్వయం కృషి సంస్థ నిర్వాహకులు, సమాజ సేవకుడు "బెజ్జంకి ప్రభాకర్" హెచ్చరించారు. బుధవారం నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో స్వయంకృషి సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్లాస్టిక్ సంచుల వాడక నిషేధ దినోత్సవం సందర్భంగా బాలబాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ గా పాల్గొన్న బెజ్జంకి ప్రభాకర్ బాలబాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్లాస్టిక్ తో పెను ప్రమాదమని వస్త్రంతో తయారైన సంచుల వాడకాన్ని ప్రోత్సహించాలని కోరారు. నిత్యం వాడే ఒక ప్లాస్టిక్ బ్యాగు మట్టిలో కలిసి పోయేందుకు సుమారు 100 నుండి 500 సంవత్సరాలు పడుతుందని చెప్పారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాంతారావు, పి.ఈటి స్వామి,అధ్యాపకులు, బాలబాలికలు పాల్గొన్నారు.

# బాలల సంరక్షణ సామాజిక బాధ్యతగా గుర్తించాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**నేటిధాత్రి, వరంగల్ :**
బాలల సంరక్షణ సామాజిక బాధ్యతగా గుర్తించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. బాల కార్మికుల వెట్టిచాకిరి నుండి విముక్తియే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా, జులై 1వ తేది నుండి జులై 31వ తేది వరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ ముస్కాన్ 10వ విడత పోస్టర్లను వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం ఆవిష్కరించారు. పోలీసు మరియు వివిధ ప్రభుత్వ శాఖలు మరియు ప్రభుత్వ ఎన్జీఓ ఇతర ఎన్జీఓ సంస్థలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్న ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. కమిషనరేట్ పరిధిలో బాల కార్మికులతో పాటు, వేధింపులకు గురైన బాలలను గుర్తించడము, ఆశ్రమాలలో ఆచూకీ తెలియకుండా ఉన్న బాలలను గుర్తించి, వివిధ ప్రభుత్వ శాఖల సహకారంతో అట్టి పిల్లల ఉజ్వల భవిష్యత్తు కొరకై పనిచేసి పిల్లల పట్ల ఎవరైనా కఠినంగా వ్యవహరించినట్లయితే వారి పైన తగిన చర్యలు చేపట్టాల్సిందిగా పోలీస్ కమిషనర్ తెలిపారు.
ఈ యొక్క కార్యక్రమంలో అదనపు డీసీపీ రవి, హనుమకొండ, వరంగల్, జనగాం జిల్లాలకు చెందిన బాలల సంరక్షణ సమితి చైర్ పర్సన్స్ దామోదర్, వసుధ, ఉప్పలయ్య, బాలల పరిరక్షణ అధికారులు ప్రవీణ్, రాజు, రవికాంత్, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్స్ భాస్కర్, శ్వేత, ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్లు ఎర్ర శ్రీకాంత్, బత్తుల కరుణ, డైరెక్టర్ సిస్టర్ సహాయ, షేర్ ఎన్జీవో ప్రతినిధులు శిరీష, వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఏ.ఎచ్.టి.యు సిబ్బంది పసియోద్దీన్, మల్లేష్, భాగ్యలక్ష్మి, శ్రీనివాస్, రామారావుతో పాటు మూడు జిల్లాలకు చెందిన పోలీస్, లేబర్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పాఠశాలలు పరిశుభ్రంగా ఉంచాలి

- ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలి.
- కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి
- ఉప్పరపల్లి ఉన్నత పాఠశాలలను సందర్శన

**నర్సంపేట, నేటిధాత్రి :**
జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి అన్నారు. వరంగల్ జిల్లా నర్సంపేట డివిజన్ పరిధిలోని చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను వరంగల్ జిల్లా కలెక్టర్ శారదా దేవి సందర్శించారు. ఈ సందర్భంగా పలు తరగతులను పరిశీలించారు. సమర్థ నిర్వహణ కోసం ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గ్రామపంచాయతీ సిబ్బందిని ప్రతిరోజు పాఠశాలకు వచ్చి పరిశుభ్రం చేసేలా ఎంపీడీవోను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో గుర్తించి చేపడుతున్న పాఠశాలకు సంబంధించిన అభివృద్ధి పనులన్నింటిని వారం రోజుల్లోపు పూర్తి చేయాలన్నారు. వారం రోజుల అనంతరం పాఠశాలను మళ్ళీ సందర్శిస్తానన్నారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి,స్థానిక తహసీల్దార్ ఫణికుమార్, ఇంచార్జి ఎంపిడిఓ ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమం పట్ల స్పందించిన కలక్టర్..



చెన్నారావుపేట మండలంలోని తిమ్మరాయన్పాడు గ్రామంలో సర్వే నంబర్ 70 లో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ను రైతులు కోరిన మేరకు బుదవారం జిల్లా కలెక్టర్ స్వయంగా గ్రామంలో సందర్శించారు.
సర్వే నంబర్ 70 అటవీ భూమి అని,



నిబంధనల ప్రకారం ఈ భూమికి అసైన్మెంట్ పట్టాలు వర్తించవని స్థానిక తహశీల్దార్ కలెక్టర్ కు వివరించగా, ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.
రెవెన్యూ, అటవీశాఖ అధికారులు జాయింట్ సర్వే నిర్వహించి ఈ భూమిలో దున్నుతున్న రైతులు, వారికున్న ఆధారాల వివరాలతో కూడిన పూర్తి నివేదిక పక్షం రోజుల్లో సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.

# వనపర్తిలో విలేకరుల ఐక్యత లేదు

**వనపర్తి, నేటిధాత్రి :**
వనపర్తి జిల్లా కేంద్రంలో విలేకరుల ఐక్యత లేదు. గత వారంలో ఒక జర్నలిస్టు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో బిపి చెక్ చేసుకోవడానికి అవుట్ పేషెంట్ చిట్టి తీసుకొని డాక్టర్ల దగ్గరికి వెళితే దురుసుగా ప్రవర్తించి అవమానం చేశారు. డాక్టర్లు వాడిన భాష అవమానం ప్రవర్తన జరిగినప్పుడు ఒక విలేఖరి ఉన్నారు. ఆ విలేకరిని కూడా ఇక్కడికి మీరు ఎందుకు వచ్చారు మీకు ఏం పని ఉన్నది వెళ్లిపోండని దురుసుగా ప్రవర్తించారు. అంతలోనే ప్రభుత్వ ఆస్పత్రి సెక్యూరిటీని పిలిపించి బయటికి పంపడానికి ప్రయత్నించారు. రాజకీయ నాయకులకు జర్నలిస్టుపై ఉన్న సానుభూతి విలేకరులకు లేదు .వెంటనే తెలుగుదేశం పార్టీ జన సమితి పార్టీ ఖండించింది. గతంలో వనపర్తిలో విలేకరుల ఐక్యత లేనందువల్ల కొంతమంది విలేకరులకు ఇళ్ల స్థలాలు రాలేదు అప్పట్లో ఇళ్ల స్థలాలు రా ని విలేకరులు అప్పటి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవారు కు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డికి ఫిర్యాదు చేశారు గతంలో .కొంతమంది విలేకరులకు ప్లాట్లు రాని విలేకరుల గురించి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డికి తెలియదు . అప్పట్లో కొంతమంది విలేకరులు విలేకరుల కు ఇళ్ల స్థలాల కేటాయింపు పేర్ల ను సెలక్షన్ చేసి మాజీమంత్రి పీ ఏ కు .ఇచ్చినట్లు అప్పట్లో ప్రచారం జరిగింది. ప్లాట్లు రాని విలేకరులు ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులుగా పని చేయని వారు ప్లాట్లు ప్లాట్లు పొందినట్లు అప్పట్లో ప్రచారం జరిగింది. ప్లాట్లు రాని విలేకరులకు న్యాయం చేస్తామని ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ చిన్నారెడ్డి హామీ ఇచ్చినట్లు తెలిసింది. ఇప్పటికైనా విలేకర్లు ఐక్యత ఉండాలని మేధావులు రాజకీయ నాయకులు ప్రజలు అంటున్నారు. ఐక్యత లేకుంటే ఏది సాధించలేమని అంటున్నారు ప్రజాస్వామ్యంలో ఏది శాశ్వతం కాదని జీవితం కూడా శాశ్వతం కాదని విలువలు ముఖ్యమని ప్రజలు అంటున్నారు.

## కమిషనర్ కలిసిన జిల్లా నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ ప్రతినిధులు



**మంచిర్యాల, నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా నేషనల్ హ్యూమన్ రైట్స్ %ఉ% జస్టిస్ మూమెంట్ ఆధ్వర్యంలో రామగుండంలోని కమిషనర్ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది కమిషనర్ మాతో సానుకూలంగా స్పందించి కొన్ని విషయాల కోసం చర్చించడం జరిగింది ఇలాగే మీరు ముందుకు సాగుతూ మరికొన్ని మంచి కార్యక్రమాలు చేయాలని ప్రోత్సహించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్టేట్ జాయింట్ సెక్రెటరీ రేగుంట ప్రవీణ్ కుమార్ మంచిర్యాల డిస్ట్రిక్ట్ వైస్ ప్రెసిడెంట్ బత్తిని రామకృష్ణ మంచిర్యాల డిస్ట్రిక్ట్ లీగల్ అడ్వకేట్ పెసర శ్రీకాంత్ గారు తదితరులు పాల్గొన్నారు.

## కోటి గోటి తలంబ్రాల వరి విత్తనాలకు పూజలు



**భద్రాచలం, నేటిధాత్రి :**
భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామివారి ఆలయంలో వరి విత్తనాలకు పూజలు చేపించిన కోరుకొండ కు చెందిన శ్రీకృష్ణ చైతన్య సంఘం బృందం. 14వ కోటిగోటి తలంబ్రాల మహా యజ్ఞంలో భాగంగా కోరుకొండ నుంచి వరి విత్తనాలను తెచ్చి స్వామివారి సన్నిధిలో పూజలు నిర్వహించిన బృందం. వరి విత్తనాలను కోరుకొండ తీసుకువెళ్లి పొలంలో విత్తనాలు చల్లి పంటను పండించి శ్రీరామనవమి రోజు జరిగే సీతారాముల కల్యాణానికి కోటి గోటి తలంబ్రాలు సమర్పించనున్న శ్రీకృష్ణ చైతన్య సంఘం బృందం.

## జెడ్పీటీసీ, ఎంపీపీ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలకు ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం



**గంగారం, నేటిధాత్రి :**
మహబూబాబాద్ జిల్లా ములుగు అసెంబ్లీ నియోజకవర్గం గంగారాం మండల కాంగ్రె స్ పార్టీ కార్యాలయంలో రేపు ఉదయం 11 గంటలకు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ గ్రామీణ అభివృద్ధి శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ అనసూయ సీతక్క ఆదేశాల మేరకు ప్రజా ప్రతినిధులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ,మండల నాయకులు, మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు అన్ని గ్రామాల గ్రామ కమిటీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు , బూత్ కమిటీ అధ్యక్షులు, యూత్" యువజన సంఘం నాయకులు, కిసాన్ సేల్ విభాగం, విద్యార్థి విభాగం మహిళలు, ఎన్ రోలర్స్, సోషల్ మీడియా విభాగం, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, సీతక్క అభిమానులు ప్రతి ఒక్కరు చాలా ప్రాముఖ్యతతో కూడిన ఈ వేడుకలలో ప్రతి ఒక్కరూ తప్పకుండా పాల్గొని ఈ యొక్క గొప్ప కార్యక్రమంలో భాగస్వామ్యం కాగలరని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు అన్నారు.

## కులామతాలకు అతీతంగా యేసుక్రీస్తు ప్రేమను చాటిన పాస్టర్స్



**మంథని, నేటిధాత్రి :**
మంథని మండల కేంద్రంలోని మాత శిశు కేంద్రం హాస్పిటల్ లో భారతీయ క్రైస్తవ దినోత్సవ సందర్భంగా మంథని నియోజకవర్గం పాస్టర్స్ అందరూ కలిసి హాస్పిటల్లోని గర్భిణీ స్త్రీలకు పండ్లు పంపిణి చేశారు ఈ కార్యక్రమం లో మంథని సీనియర్ పాస్టర్ ఎలీషా, డేవిడ్, దైవ కృపాకర్, శామ్యూల్, నవీన్, జెక్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# వెలగని వీధి దీపాలు..కమ్ముకున్న చీకట్లు..

### ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోని స్పెషల్ ఆఫీసర్ పాలన

**వేములవాడ (రూరల్), నేటిధాత్రి :**
వేములవాడ రూరల్ మండలం లోని ఎదురుగట్ల గ్రామంలో వీధి దీపాలు లేక నిత్యం ప్రమాదాలు జరుగుతున్న చోద్యం చూస్తున్న గ్రామ పంచాయతీ అధికారులు గ్రామంలో వెలుగాని దీపాలు రోడ్ల వెంట కమ్ముకున్న చీకట్లు నిత్యం ప్రమాదాలు అవుతున్నా పట్టించుకున్న పాపాన పోలేరు.
వివరాల్లోకి వెళ్ళితే వేములవాడ పట్టణానికి అతి సమీపంలో ఉన్న ఎదురుగట్ల గ్రామం నుండి పలు గ్రామాలకు నిత్యం వందలాది వాహనాలు వస్తూ ఉంటాయి పోతుంటాయి ఇది కామన్ ఇక రాత్రి అయితే రోడ్ల వెంబడి కమ్ముకున్న చీకట్లు రోడ్డు వెంట విధి దీపాలు లేక ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. కాలి పోయిన దీపాల స్థానంలో అధికారులు







కొత్తవి ఏర్పాటు చేయడంలో నెలలు గడుస్తున్నా ఏర్పాటు చేయడం లేదు ఫలితంగా ప్రమాదాల తీవ్రత పెరుగుతూనే ఉన్నాయి అధికారుల నిర్లక్ష్యం వల్ల గ్రామానికి చెందిన మహేష్ , తీవ్రంగా గాయాల పాలు అయ్యారు.

**తప్పు ఎవరిది..**

రోడ్ల ప్రయాణిస్తున్న వాహన దారులదా నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులదా ఏది ఏమైనా అమాయక ప్రజలు అవస్థల పాలు అవుతున్నారు ఇకనైనా అధికారులు చొరవ చేసుకొని రహదారుల వెంట విధి లైట్ లు పెట్టియలని ప్రజలు వాహన దారులు కోరుతున్నారు.

# అట్ట అసహంగా నూతన క్లబ్ ప్రారంభోత్సవం

**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :**
తంగళ్ళపల్లి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన తంగళ్ళపల్లి ప్రెస్ క్లబ్ నూతన భవన ప్రారంభోత్సవం జరిగింది ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వేములవాడ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై నూతన భవన ప్రారంభోత్సవానికి రిబ్బన్ కట్ చేసినూతన భవనాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత్రికేయులు అంటే ఎంతో నియమా నిబంధనలతో పనిచేస్తూ బయట జరిగే విషయాలను నిర్భయంగా నిజం రాసిన పత్రికల పట్ల ప్రభుత్వం ఇప్పటికి అండగా ఉంటుందని భవిష్యత్తులో వారికి తగిన ప్రాధాన్యత ఉంటుందని ఇంతకుముందు ఉన్న ప్రభుత్వాలు పాత్రికేయ మిత్రులను పట్టించుకోలేదని తమ ప్రభుత్వం పాత్రికేయులకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉన్నచో తమ దృష్టికి తీసుకు వస్తే పెద్దల దృష్టికి ఆ సమస్యలు తీసుకువెళ్లి పరిష్కారం అయ్యే దిశగా ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తానని ఈ సందర్భంగా తెలియజేస్తూ నూతన భవన నిర్మాణానికి ఇంకా ఏమైనా అవసరాలు ఉంటే నిర్మాణానికి ప్రజా ప్రతినిధులు సహకరించాలని తెలియజేస్తూ పెద్దలు ప్రజా ప్రతినిధులు



తమ వంతుగా వారి నిధులనుండి సహాయం చేశారని ఇకముందు కూడా క్లబ్ కి సంబంధించి ఏమైనా అవసరం ఉండొచ్చు ప్రజాప్రతినిధులు పాత్రికేయ మిత్రులకు సహకరించాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మంజుల లింగారెడ్డి ఎంపీపీ రాజు మానస పాక్స్ చైర్మన్ వైస్ చైర్మన్ సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు తంగళ్ళపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆంజనేయులు పాలకవర్గ సభ్యులు ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల బంద్ని విజయవంతం చేయండి

- నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలి
- పేపర్ లీకేజీ పై విచారణ జరిపించాలి.
- యునైటెడ్ స్టూడెంట్ జాయింట్ యాక్షన్ కమిటీ



**భూపాలపల్లి, నేటిధాత్రి :**
భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యునైటెడ్ స్టూడెంట్ యాక్షన్ కమిటీ అన్ని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సొత్కు ప్రవీణ్ కుమార్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు బట్టు కర్ణాకర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజులు మాట్లాడుతూ నీట్ పరీక్షలో జరిగిన పేపర్ లీకేజ్ పై, అవకతవకలపై సుప్రీంకోర్టు జడ్జి చే విచారణ జరిపించి, నీట్ పరీక్ష మళ్ళీ నిర్వహించాలని, %చీూ% రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నీట్ విద్యార్థుల పట్ల దేశ ప్రధాని నరేంద్ర మోడీ వైఖరినీ నిరసిస్తూ ఈరోజు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జూలై 4వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా కేజీ టు పీజీ వరకు విద్య సంస్థల బంద్ కు పిలుపునివ్వడం జరిగిందన్నారు. 24 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును అంధకారం చేస్తున్న %చీూ,చీణూ% ప్రభుత్వం దీనిపైన మాట్లాడి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు మళ్లీ పరీక్ష నిర్వహించకుండా కౌన్సిలింగ్కు పిలవడాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తూ విద్యార్థుల భవిష్యత్తు దృశ్య దేశవ్యాప్తంగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈనెల4వ తేదీన జరిగే విద్యాసంస్థల బందును జయప్రదం చేయాలని కోరారు. ఈ విద్యా సంస్థల బంద్ లో ప్రైవేటు,ప్రభుత్వ విద్యాసంస్థలు విద్యార్థులు తల్లిదండ్రులు మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు నేరెళ్ల జోసెఫ్, మట్టేవాడ సురేష్, కునురి భగత్, చిట్యాల అఖిల్,మాతంగి దిలీప్, అకుదరి సరేవరం, వినోద్, రాజేష్, తిలక్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ జంక్షన్లను పరిశీలించిన పోలీస్ కమిషనర్

**హన్మకొండ, నేటిధాత్రి :**
ట్రాఫిక్ రద్దీని నియంత్రణ భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా హనుమకొండ ప్రాంతంలో పలు ట్రాఫిక్ జంక్షన్లను క్షేత్ర స్థాయిలో ట్రాఫిక్ అధికారులతో పరిశీలించారు. ఇందులో భాగంగా బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ముందుగా మర్కజీ పాఠశాల వద్ద మూసివేసిన ట్రాఫిక్ జంక్షన్ పరిశీలించారు. మర్కజీ జంక్షన్ వద్ద మూసి వేయడం ద్వారా కుమార్పల్లి మార్కెట్, ఈదుల వాగు, పెద్దమ్మగడ్డ ఆ క్రింది ప్రాంతాలకు వేళ్ళే వాహనదారులు మిషన్ హస్పటల్ వద్ద యూ టర్నన్ నుండి రాంగ్ రూట్లో వాహనదారులు ప్రయాణిస్తుండంతో పాటు, నయీంనగర్ ప్రాంతంలోని ప్రధాన రోడ్డు మార్గంలోని బ్రిడ్జ్ పనులు కొనసాగుతుండడంతో కెయూసి వైపు వేళ్ళే వాహనదారులకు మర్కజీ జంక్షన్ వద్ద డివైడర్ను మూసి వేయడంతో వాహనదారులకు ఇబ్బందులకు గురౌవుతున్నట్లుగా పోలీస్ అధికారులకు పలు విన్నపాలు రావడంతో దీనిపై స్పందించిన పోలీస్ కమిషనర్ క్షేత్ర స్థాయిలో మర్కజీ జంక్షన్ పరిశీలించారు. ఈ జంక్షన్ తిరిగి పున:ప్రారంభించడం ద్వారా ట్రాఫిక్ క్రమబద్దీకరణలో కలిగే సానుకూల పరిణామాలపై పోలీస్ కమిషనర్ ట్రాఫిక్ అధికారులను అడిగితెలుసుకున్నారు. ప్రస్తుత స్థితిగతుల దృష్యా వాహనదారులకు కలుగుతున్న ఇబ్బందులను దృష్టిలో వుంచుకోని మర్కజీ జంక్షన్ వద్ద మూసి డివైడర్లను తొలిగించాల్సిందిగా పోలీస్ కమిషనర్ అధికారులకు అదేశించడంతో పాటు, ఈ జంక్షన్ నుండి ప్రయాణించే వాహనాల సంఖ్య దృష్టిలో వుంచుకోని ఈ జంక్షన్ వద్ద విధులు నిర్వహించేందుకుగాను ఏ.ఆర్ పోలీస్ సిబ్బందిని వినియోగించుకోవా ల్సిందిగా పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.
అనంతరం పోలీస్ కమిషనర్ ఆదాలత్ జంక్షన్ను పరిశీలించారు. ఈ జంక్షన్తో



పాటు నగరంలోని ఇతర జంక్షన్లలో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయడంతో గతంలో ఏర్పాటు చేసిన పాత ట్రాఫిక్ సిగ్నల్ కొత్తగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్ అడ్డుగా నిలవడంతో వాహనదారులకు సిగ్నల్స్ సరిగా కనిపించ ఇబ్బందులకు గురౌవుతున్నారు. ఈ సమస్యను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన పోలీస్ కమిషనర్ పాత ట్రాఫిక్ సిగ్నల్స్ తొలిగించి నగరంలో నూతనంగా ఏర్పాటు చేసేందుకుగాను ట్రాఫిక్ అధికారులు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు.
పోలీస్ కమిషనర్ వెంట ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ, హనుమకొండ, కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు షూకూర్, నాగబాబు, హనుకొండ ఇన్స్పెక్టర్ సతీష్ వున్నారు.

# వికలాంగులు హక్కుల కోసం పోరాటానికి సిద్ధం

**వనపర్తి, నేటిధాత్రి :**
కేబినెట్ సమావేశంలోనే ఇచ్చిన హామీకి కట్టుబడి ముఖ్యమంత్రి వికలాంగుల కు పింఛన్లు 6000 వే లకు పెంచాల ని కొమ్ము చెన్నకేశవులు మహాజన్ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు డిమాండు చేశారు. వికలాంగుల సమస్యను పట్టించుకోకపోతే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన వికలాంగుల. తరుపున గుణపాఠం చెప్తామని అయిన తెలిపారుమందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా కేంద్రంలో పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో వికలాంగుల సమావేశంలో గంధం గట్టయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల వికలాంగుల హక్కులు, సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం నాయకులు సమావేశములో మాట్లాడారు. 6000/- వేల ఫించన్ సాధన కోసం, వికలాంగులకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ వి హెచ్ పి ఎస్ వనపర్తి జిల్లా సదస్సును ఏర్పాటు చేయాలని కోరారు. నూతన కమిటీల నిర్మాణాలు గ్రామ స్థాయిలో వికలాంగుల ఉద్యమాన్ని బలోపేతం చేయడం హక్కుల సాధన కోసం పోరాటానికి సిద్ధం చేయడానికి తీసుకోవాల్సిన కార్యాచరణపై చర్చిం చారు. జిల్లా వికలాంగుల విభాగాన్ని సమన్వయం చేయడం కోసం గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు నూతన కమిటీలను నిర్మించడం కోసం సమన్వయ కమిటీని నియమించి జూలై 5న వికలాంగులకు 6000 వేలు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు బీడీ కార్మికులు గీత కార్మికులకు 4000 పింఛను సాధనకై జిల్లా కమిటి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యలయం ముందు ధర్నా ఉంటుందని జయప్రదం చేయాలని వికలాంగులు పిలుపుచ్చారు. జిల్లాలోని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జులై 7న ఎమ్మార్పీఎస్ 30 ఏండ్ల ఆవిర్భావ దినోత్సవ "కవాతు"గ్రామ గ్రామాన దండోరా జెండా ఆవిష్కరణలు విజయవంతం కోసం అన్ని వర్గాల ప్రజలు ను భాగస్వామ్యం కావాలని నిర్ణయిం చారు.
ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘము మాజీ రాష్ట్ర నాయకులు బీమ ప్రభాకర్ శెట్టి వికలాంగుల హక్కుల పోరాట సమితి వనపర్తి జిల్లా కన్వీనర్ గంధం కృష్ణయ్య వి హెచ్ పి ఎస్ వనపర్తి జిల్లా నాయకులు గంధం లక్ష్మయ్య, వి హెచ్ పి ఎస్ సీనియర్ నాయకులు కుశ కుమార్ శెట్టి వి హెచ్ పి ఎస్ నాయకులు నాగరాజు కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు

# జూలై 10 కార్మికుల కోర్కెల దినాన్ని పాటించండి

### సీఐటీయు జిల్లా జాయింట్ సెక్రెటరీ ఆకుదారి రమేష్ పిలుపు.



**భూపాలపల్లి, నేటిధాత్రి :**
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చింది. గత పది ఏళ్లుగా సాగించిన సంస్కరణలు ప్రైవేటీకరణ విధానాలను వేగవంతంగా అమలు చేసేందుకు మళ్లీ హువిల్లూరుతున్నది.ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే నాలుగు లేబర్ కోడులను అమలు చేస్తామని బిజెపి ప్రభుత్వం ప్రకటించింది. బొగ్గు బ్లాకుల వేలానికి పూనుకున్నది. ఈపీఎఫ్ సకాలంలో చెల్లించని యాజమాన్యాలకు విధించే జరిమానాలను భారీగా తగ్గించింది.కార్పొరేట్ మతోన్మాదులను ప్రసన్నం చేసుకొని వారికి లాభాలు కట్టబట్టేందుకు నిశ్చయంగా ఉంది. కేంద్ర బిజెపి విధానాలను నివారించే కార్మిక హక్కులను కాపాడేందుకు దేశవ్యాప్తంగా కార్మిక పోరాటాలను ఉధృతం చేయాలని సిఐటియు అఖిల భారత కమిటీ నిర్ణయించింది.
దేశవ్యాప్తంగా 2024 జులై 10న "కార్మికుల కోరికల దినం" పాటించాలని సిఐటియు పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వెలిసెట్ రాజయ్య మేకల మహేందర్ రాజేందర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధిగా ఎంపీటీసీ సేవలు మరువలేనివి



**మహాదేవపూర్- నేటిధాత్రి:**
ప్రజా ప్రతినిధిగా ఎంపీటీసీ మడక తిరుమల సేవలు సూరారం ప్రజలు ఎన్నటికీ మరిచిపోలేరని గ్రామస్తులు అన్నారు. మంగళవారం రోజు ఎంపీటీసీ మడక తిరుమల పదవీకాలం పూర్తి కావడంతో గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో గ్రామస్తుల సమక్షంలో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ అనేక రాజకీయ ప్రజా ప్రతినిధులు తమ సేవలను అందించడం జరిగింది కానీ, ఒక మహిళగా మడక తిరుమల ఎంపీటీసీ పరిధిలోని గ్రామాలకు చేసిన సేవలు, పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించడంలో తిరుమల క్రిశీలక పాత్ర పోషించిందని, అనేక ప్రభుత్వ పథకాలను లబ్ది పొందిన ప్రజలు తిరుమల సేవలు ఎన్నటికీ మర్చిపోరని అన్నారు. సన్మాన కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అంజలి గ్రామ పెద్దలు పంచాయతీ సిబ్బంది, సూరారం గ్రామ యువకులు పెద్ద మొత్తంలో హాజరయ్యారు.

## భద్రాచల పట్టణంలో విషాదం



**భద్రాచలం, నేటిధాత్రి :**
అయిదేళ్ల చిన్నారి రియాన్షిక తలలో పెన్ను దిగబడటంతో పరిస్థితి విషమంగా మారింది. భద్రాచలం పట్టణం సుభాష్ నగర్ కాలనీకి చెందిన చిన్నారి రియాన్షిక యూకేజీ చదువుతుంది. మంచంపై కూర్చోని రాసుకుంటుండగా ప్రమాదవశాత్తు కిందపడగా తలలోకి పెన్ను దిగింది. దీంతో కుటుంబీకులు వెంటనే స్థానిక ఆస్పత్రికి తీసుకెళ్లారు. పరిశీలించిన వైద్యులు సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. దురదృష్టవశాత్తు పాప మరణించినట్లు తెలిసింది.

## సుప్రీం కోర్టు ప్రత్యేక లోక్ అదాలత్ను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి నారాయణ బాబు

**భూపాలపల్లి, నేటిధాత్రి :** భారత సుప్రీం కోర్టు లో పెండింగ్ లో వున్న కేసులను సామరస్య పరిష్కారానికై సత్వర న్యాయం అందించుటకు 29 , జులై 2024 నుండి 3 ఆగష్టు 2024 వరకు ప్రత్యేక లోక్ అదాలత్ ను నిర్వహించాలని సుప్రీం కోర్టు నిర్ణయించిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణబాబు తెలిపారు. జిల్లా వాస్తవ్యులు ఎవరైనా సుప్రీం కోర్టు లో కేసులు ఎదుర్కుంటున్నట్లయితే జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు ప్రాంగణంలోని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శిని గాని, తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి, హైదరాబాద్ వారిని రేపటి నుండి సంప్రదించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. సుప్రీం కోర్టులో కేసులు ఎదుర్కుంటున్న కక్షిదారులు మరిన్ని వివరాలకోసం 040 - 23446723 నెంబర్ లో సంప్రదించాలని జడ్జి సూచించారు.

## చర్లపల్లి కేంద్ర కారాగారంలో ఖైదీలను విడుదల




**కాప్రా (చెర్లపల్లి), నేటిధాత్రి :**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జీవిత ఖైదు అనుభవిస్తున్న అర్హులైన 213 మంది జీవిత ఖైదీలకు క్షమాభిక్ష, హైదరాబాద్ చర్లపల్లి కేంద్ర కారాగారంలో 213 మంది ఖైదీలను విడుదల చేసి వారికి మార్గదర్శకం మరియూ ఉపాధి కల్పనపై అవగాహన కల్పించి ఉద్యోగ మేళా కార్యక్రమం ఏర్పాటు చేసిన జైళ్లశాఖ, ముఖ్య అతిథిగా హాజరై ఖైదీలకు సత్ప్రవర్తనతో మెలగాలని హితబోధ చేసిన జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా. చర్లపల్లి జైలు నుండి 61, ఓపెన్ ఎయిర్ జైలు నుండి 31 మంది ఖైదీలు విడుదల కానున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఐజీ వై.రాజేష్, డీఐజీలు మురళీ బాబు, శ్రీనివాసరావు, చర్లపల్లి జైలు సూపరిండెంట్ సంతోష్ రాయ్, ఓపెన్ జైలు సూపరిండెంట్ సమ్మయ్య, చంచల్ గూడ సూపరిండెంట్ శివకుమార్ గౌడ్, చర్లపల్లి జైలు అధికారులు, ఖైదీలు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా వైద్యునికి సన్మానం



**కాటారం, నేటిధాత్రి :**
కాటారం మండల కేంద్రంలో జాతీయ డాక్టర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని. కాటారం గోదావరి అర్బన్ మల్టీస్టేట్ క్రెడిట్ కో–ఆపరేటివ్ సొసైటీ బ్రాంచ్ ఇన్చార్జ్ లావుడు. ఆధ్వర్యంలో ప్రజా వైద్యుడు. డాక్టర్ మహమ్మద్ రఫీ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా లావుడు మాట్లాడుతూ. మారుమూల ప్రాంతాలైన ఐదు మండలాల పరిధిలో గత 25 సంవత్సరాలుగా లాభార్జన లేకుండా. హాస్పటల్ మరియు. రఫీ ఆరోగ్య సేవా స్వచ్ఛంద సంస్థను స్థాపించి. తన స్తోమతకు తగ్గట్టుగా సహకరిస్తూ. తన శక్తి మేర వైద్య సౌకర్యాలను అందిస్తూ గ్రామాల్లో ఉచిత వైద్య క్యాంపులు ఉచిత మందులు అందిస్తూ. ఈ ప్రాంత ప్రజలకు కరోనా సమయంలో వందలాది కుటుంబాలకు. ఉచిత వైద్యాన్ని అందించుకుంటూ. వందలాది కుటుంబాలకు. నిత్యవసర సరుకులు అందించి ఈ ప్రాంత ప్రజలను మనలను పొందిన డాక్టర్ రఫీని ఈ ప్రాంత పేద ప్రజలకు ఇంకా ఉచిత మెరుగైన సేవలు అందించాలని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోదావరి అర్బన్ బ్యాంక్ ఉద్యోగస్తులు. తోటరాజు. జంగా ధనంజయ్. సురేష్. ఫారూఖ్. ఫౌజియా. సఫియా. తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీ, ఎంపీటీసీల ఆత్మీయ వీడ్కోలు



**మరిపెడ, నేటిధాత్రి :**
ఎంపిపి,ఎంపిటిసిల మరియు మండల కో ఆప్షన్ సభ్యులకు 3 జులై రోజున మధ్యాహ్నం మరిపెడ మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ హాజరయ్యారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ, ఎంపీటీసీలను ఉద్దేశించి మాట్లాడుతూ భవిష్యత్తులో రాజకీయంగా ముందు వరుసలో ఉండాలని పదవి అయిపోయింది అని ప్రజలకు దూరంగా ఉండవద్దని నిరంతరం ప్రజలతో మమేకమై ఉండాలని రాబోయే రోజులలో ప్రజలు గుర్తిస్తే ఉన్నత స్థాయికి చేరుకుంటారని చెప్పారు, ఈ సందర్భంగా ఎంపీపీ అరుణ రాంబాబు దంపతులను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి వీడ్కోలు పలకడం జరిగింది, మన ప్రభుత్వంలో మళ్ళీ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో నిలబడి ప్రజలకు సేవ చేసే భాగ్యం కలగాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో, ఎంపీవో పూర్ణచందర్ రెడ్డి, జడ్పిటిసి శారద రవీందర్, వైస్ ఎంపీపీ అశోక్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు తాళ్లపల్లి రఘురాం గౌడ్, కొమ్ము నరేష్, పులుసు రంజిత చిరంజీవి, ఏపీఓ మంగమ్మ, అగ్రికల్చర్ అధికారి వీరా సింగ్, పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాస్, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, మండలంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాలకి స్థలం కేటాయించాలి

**జైపూర్, నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండల తహసీల్దార్ వనజా రెడ్డికి స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు వినతి పత్రం అందజేయడం జరిగింది.మేజర్ గ్రామ పంచాయతీ అయినా జైపూర్ గ్రామంలో సుమారుగా 30 నుండి 40 స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి. ఈ సంఘాలలో సుమారుగా 500 నుండి 600 మంది సభ్యులు ఉన్నారు. ఈ చిన్న సంఘాలతో పాటు గ్రామ సంఘం ప్రతినెల సమావేశాలు సభలు ప్రభుత్వం కేటాయించిన స్థలంలో నిర్వహించు కోవడం జరుగుతుంది. గతంలో ఉన్న తహసిల్దార్ కి వెన్నెల గ్రామ సంఘం ఆధ్వర్యంలో సభ్యులు స్థానిక ఐకెపి కార్యాలయంకి దగ్గర 152 సర్వేనంబర్ పెగడపల్లి శివారులో ప్రభుత్వ భూమి ఉందని వినతిపత్రం ఇచ్చారు. అప్పటి రెవెన్యూ అధికారులు మహిళా సంఘాల నిర్వహణ కొరకు రెండు గుంటల



ప్రభుత్వ భూమిని చూపించారు .కానీ నేడు ఆ స్థలం మండలంలోని ఒక వ్యక్తి మరొక వ్యక్తికి ఎటువంటి ఆధారం లేకపోయినా అమ్ముకోవడం జరిగిందని తెలియజేస్తూ బుధవారం రోజున స్థానిక తహసిల్దార్ వనజా రెడ్డికి గ్రామ సంఘ సభ్యులు వినతిపత్రం అందజేశారు. గతంలో అధికారులు మా గ్రామ సంఘం నిర్మాణానికి కేటాయించిన రెండు గుంటల స్థలాన్ని మాకు తిరిగి ఇప్పించాలని అలాగే స్థలమును అక్రమంగా అమ్మిన వారి మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వెన్నెల గ్రామ సంఘం అధ్యక్షురాలు కే .పద్మ, కోశాధికారి మంజుల, గ్రామ సంఘం సభ్యులు సునీత, అంజలి, మంజుల ,వనిత, లక్ష్మి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# లక్కీ డ్రిప్ షాపును ప్రారంభించిన ఎస్సై రాజేందర్

**కరకగూడెం (భద్రాద్రి కొత్తగూడెం జిల్లా), నేటిధాత్రి :**
కరకగూడెం బట్టుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని వీరాపురం క్రాస్ వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన లక్కీ డ్రిప్ ఇరిగేషన్ షాపును స్థానిక ఎస్సై రాజేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పత్తి రైతులు మిర్చి రైతులకు డ్రిప్పు ఎంతగానో ఉపయోగపడుతుందని 20 మందిని చేయాల్సిన పని ఇద్దరితో పూర్తవుతుందని. రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. గ్రామాలలో రైతులు అప్రమత్తంగా ఉండి నకిలీ విత్తనాలు గుర్తించినట్లయితే తమకు తెలియజేయాలని అన్నారు. మూడు వసంతాలు పూర్తి చేసుకొని నాలుగో వసంతంలోకి అడుగుపెట్టిన లక్కీ డ్రిప్ షాప్ ను నిబద్ధతతో నడుపుతున్న యాజమాన్యాన్ని అభినందిస్తున్నానని ఆయన అన్నారు. రైతులకు లక్కీ డ్రిప్ షాపు మీద ప్రత్యేకమైన నమ్మకం అభిమానం ఉ



ందని దానిని పోగొట్టే విధంగా ఉండకుండా రైతులకు నాణ్యమైన సరసమైన ధరలలో వస్తువులను అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రైతులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాల పండుగ

**నల్లబెల్లి, నేటిధాత్రి:**
మండల కేంద్రంలో ముదిరాజ్ కులదైవం అయినా ఆరాధ్య దేవత పెద్దమ్మ తల్లి కి ప్రతి ఏటా నిర్వహించే బోనాలను బుధవారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముదిరాజ్ కులస్తులు డిజె సౌండ్స్‌తో బోనాలను ఎత్తుకొని ఊరేగింపుగా వెళ్లి పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. మండల ప్రజలందరూ పాడి పంటలతో పిల్లపాపలతో సుఖ సంతోషాలతో ఉండాలని పెద్దమ్మ తల్లిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు పాండవుల రాంబాబు, గుండాల శ్రీశైలం, దామ సాంబయ్య, గుండాల కుమారస్వామి, రావుల కోటి,



జక్కుల కుమారస్వామి, పెండ్యాల మహేందర్, పిట్టల ప్రవీణ్, గోనెల నరహరి, ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

# జులై 4న విద్యాసంస్థల బంద్‌ని విజయవంతం చేయండి



## విద్యార్థి సంఘ నాయకుల పిలుపు

**మంచిర్యాల, నేటిధాత్రి :**
ఈనెల జులై 4 న దేశవ్యాప్తంగా జరిగే కేజీ టు పీజీ వరకు విద్యాసంస్థల బంద్ ను విజయవంతం చేయాలని ఎన్ ఎస్ యూ ఐ. వి జె ఎస్, పిడీఎస్ యూ, ఎస్ ఎఫ్ ఐ, ఏ ఐ ఎస్ ఎఫ్, ఆధ్వర్యంలో పిడిఎస్‌యు విద్యార్థి సంఘం జిల్లా కార్యాలయంలో పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు మాట్లాడుతూ.. కేంద్రంలో లక్షల రూపాయలకు నీట్ పరీక్ష పత్రాలు లీకేజి చేసి 24 లక్షల మంది జీవితాలతో ఎన్. టి. ఏ. ఏజెన్సీ చెలగాటం ఆడిందని దేశవ్యాప్త ఆందోళనలు జరిగిన దేశ ప్రధాని ఇప్పటి వరకు స్పందించలేదని అన్నారు. బీజేపీ హయాంలో పేపర్ లీకేజీ వ్యవహారం ఏ స్థాయిలో జరిగిందో స్పష్టంగా కళ్ళకు కట్టినట్టుగా కనిపిస్తున్న పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా నీట్ పేపర్ లీకేజీ కి బాధ్యత వహిస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (నీట్) చైర్మన్ ప్రదీప్ కుమార్ జోషి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మానిటరింగ్ చేయడంలో విఫలం చెందిన కేంద్ర ప్రభుత్వం ప్రజలకు విద్యార్థులకు సమాధానం చెప్పాలన్నారు. నీట్ నిర్వహణంలో వివాదాలు నిత్యం జరుగుతున్న నేపథ్యంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులు కోరుతున్నట్లు నీట్ ఎగ్జాం ను రాష్ట్రాల పరిధిలోకి మార్చాలని కోచింగ్ సెంటర్లు పేరుతో కన్సల్టెన్సీల పేరుతో పేపర్ లీకేజీలు చేస్తున్న నీట్ కోచింగ్ సెంటర్ల అనుమతులు రద్దు చేసి పేపర్ లీకేజీకి పాల్పడిన వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేసి నిట్ రాసిన విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు...ఈ సందర్భంగా జులై 4 న జరిగే దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ కు ప్రైవేట్ యాజమా న్యాలు, విద్యార్థులు స్వచ్ఛందంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఆదర్శ్ వర్ధన్, శివ, వెంకటేష్, పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు రెడ్డి చరణ్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి అభినవ్, ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ బి. అభిరామ్, కో–కన్వీనర్ సిద్ధార్థ, వై జె ఎస్ జిల్లా అధ్యక్షులు సిరాజ్, పి ఎల్ వై జిల్లా కార్యదర్శి మనోహర్, ఏ ఐ వైఎఫ్ మొగిలి లక్ష్మణ్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# నేడే చల్లగరిగె లోఆస్కార్ గ్రంథాలయం ప్రారంభం

## ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ సొంత ఖర్చుతో నిర్మాణం.

**చిట్యాల, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని చల్లగరిగే గ్రామానికి చెందిన ప్రముఖ సినీ గేయ రచయిత చంద్రబోస్ నాటు నాటు పాటతో అంతర్జాతీయ స్థాయిలో ఆస్కార్ అవార్డును అందుకున్నాడు, తనదైన శైలిలో మాటలను పాటల రూపంలోకి మార్చి అభిమానుల మన్ననలను పొందారు, ఆస్కార్ అవార్డుకు గుర్తుగా తన పుట్టిన గ్రామమైన చల్లగరిగలో తన సొంత ఖర్చులతో గ్రంథాలయ పునర్నిర్మానించారు, దీనికి దాదాపు 36 లక్షల ఖర్చుతో నిర్మించిన గ్రంథాలయాన్ని అంగరంగ వైభవంగా ముఖ్య ప్రముఖులతో సినీ ప్రముఖులతో గురువారం నాడు ప్రారంభించనున్నారు. గ్రంథాలయ భవన నిర్మాణం ఆస్కార్ ఏ అక్షరం కనిపించేలా అత్యాధునిక హంగులతో భవనాన్ని నిర్మించారు, సుమారు 36 లక్షలు రూపాయలతో రెండంతస్తుల భవనం నిర్మించారు, చంద్రబోస్ చదువుకునే రోజుల్లో తన ఇంటి పక్కనే ఉన్న శివాలయం గ్రంథాలయం ఉండేది స్థానిక శివాలయంలో జరిగే భక్తి పాటలు సాయంత్రం భజన పాటలు వింటూ గ్రంథాలయంలో అప్పుడున్న బాలసాహిత్యం పై మక్కువ పెంచుకొని ఇతర సాహిత్య పుస్తకాలను ఇష్టంగా చదవడం వల్లనే తనకు పాటలు రాయడం అలవాటుగా మారిందని ఆ పాటలతోనే సినీ పరిశ్రమలో అవకాశం లభించిందని ,ఎప్పుడూ చెప్పుతుండేవారు తనకు ఇంతటి ఘన కీర్తిని సంపాదించి పెట్టిన ఊరికి నా పాటలకు పునాది వేసిన గ్రంథాలయానికి నాలాగే ఇంకా ఎంతోమందికి ఉపయోగకరంగా ఉండాలని ఉద్దేశంతో గ్రంథాలయాన్ని నిర్మించారని , చల్లగరిగ గురువారం రోజు



గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆస్కార్ గ్రంథాలయాన్ని ప్రారంభోత్సవానికి పలువురు ప్రముఖులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి తూర్పాటి శ్రీలత తెలిపారు ,గురువారం నిర్వహించే ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి భవన నిర్మాణ దాత చంద్రబోస్ తో పాటు పలువురు కళాకారులు అభిమానులు రాజకీయ ప్రముఖులు హాజరుకానున్నట్లు ఆమె తెలిపారు.

# ఎంపీపీ జడ్పీటీసీ ఎంపీటీసీలను సన్మానించిన ఎమ్మెల్యే

➢పదవి ఉన్నా లేకున్నా ప్రజాసేవలో ముందుండాలి
➢అందరి సహకారంతో మండలాన్ని అభివృద్ధిలో ముందు ఉంచాం

**వీణవంక, (కరీంనగర్ జిల్లా), నేటిధాత్రి:**
వీణవంక మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రేణుక అధ్యక్షత నిర్వహించిన చివరి సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హాజరయ్యారు. ఎంపీపీ అధ్యక్షతన పలు అంశాలపై చర్చ జరిగింది. అధికారులు ఆ అంశాలపై చదివి వినిపించారు. ఉపాధి హామీ పథకం కింద పండ్లతోటలను కొబ్బరి తోట అందుబాటులో ఉన్నాయని రైతులు ముందుకు వచ్చి డ్రాగన్ కొబ్బరి మునగా చెట్లు కు సబ్సిడీ లభిస్తుందని తెలిపారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మండలాన్ని అభివృద్ధి చేశారని అన్నారు. ప్రజాసేవలో పదులే ముఖ్యం కాదని అన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు గ్రామాల్లో ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి సమస్య పరిష్కారానికి బాధపడుతుందన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ.. అందరు అధికారులు రైతులకు ప్రజలకు మేలు అయ్యే విధంగా పనిచేయాలని సూచించారు. ఐదేళ్లపాటు సహకరించిన అధికారులకు ప్రజాప్రతినిధులు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పదవి కాలం అయిపోయింది



కానీ ప్రజాసేవలో ముందుంటామని ప్రజా సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని సాధ్యమైనంత వరకు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తో కలిసి అభివృద్ధి చేపడతామని సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్ తాసిల్దార్ లక్ష్మణ్, వైస్ ఎంపీపీ లత ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.

## పదవికాలం ముగుస్తున్న ఎంపీపీ జడ్పీటీసీ ఎంపీటీసీలకు సన్మానించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి..

ఆత్మీయ వీడ్కోలు సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి రేపటితో పదవీకాలం ముగుస్తున్న ఎంపీపీ జడ్పిటిసి ఎంపిటిసిలకు ఘనంగా శాలువాతో మేమంటోతో ఘనంగా సన్మానించారు. పదవితో సంబంధం లేకుండా ప్రజాసేవలో ముందుండాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ వాల బాలకిషన్ రావు, వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ని సన్మానించిన మస్జిద్ కమిటీ అధ్యక్షులు

**వీణవంక (కరీంనగర్ జిల్లా), నేటిధాత్రి:**
హుజురాబాద్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్గా ఇటీవల్ల నియామకమైన మొహమ్మద్ సజ్జద్ ను శుక్రవారం వీణవంక మండలంలోని చల్లూరు, గ్రామ మైనార్టీ సోదరులు పూలమాల శాలువాలతోఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ కష్టపడ్డా కాంగ్రెస్ కార్యకర్తలకు ముఖ్యంగా మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీ గుర్తింపునిస్తుంది అనడంలో నిదర్శనం సజ్జద్ అని, భవిష్యత్తులో మరిన్ని పదవులు పొంది మైనారిటీలకు మంచి గుర్తింపు తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో ఖుబా మస్జిద్ సదర్ సాహబ్ ఎండి ఖమ్రోద్దీన్, జామా మస్జిద్ సదర్ సాహబ్ ఎండి జాఫర్ సాహబ్



, ఇమామ్లు ముఫ్తి జుబెయిర్ అన్సారి, మౌశీన్ ఆలం, మునిరుద్దీన్, ముస్తాక్ అహ్మద్, మస్జిద్ కమిటీ సభ్యులు ముస్తాక్, నకియుద్దీన్, జీలానీ, ఫకీర్ పాషా, సోహెల్, రషీద్ బాబా, జావీద్ , దౌలత్, రఫీక్ , తౌసిఫ్, ఫెరోస్, షాబుద్దీన్ , సైదుల్లా, మథిన్, ఆఖిల్ పాషా, నిస్సార్, జమీల్, మౌసీన్ , ఆజం తదితరులు ఘనంగా సన్మానించడం జరిగినది.

# అంగరంగ వైభవంగా పెద్దమ్మ తల్లి బోనాలు

**శాయంపేట, నేటిధాత్రి:**
హనుమకొండ జిల్లాశాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో ముదిరాజ్ కులదైవం అయి నటువంటి పెద్దమ్మ తల్లి కి ప్రతి ఏటా నిర్వహించే బోనాలను బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముదిరాజ్ కులస్తులు డిజె సౌండ్స్‌తో బోనాలను ఎత్తుకొని ఊరేగింపుగా వెళ్లి పెద్దమ్మ తల్లికి సమర్పించారు. పాడి పంటలతో పిల్లపాపలతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని పెద్దమ్మ తల్లిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కుల పెద్ద మనుషులు



బోయిని సారంగపాణి, బోయిని కుమార్ స్వామి, బోయిన పైడి, కొడిమాల మహేందర్, పల్లెబోయిన కరుణాకర్, ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

# ఎంపీపి,జడ్పీటిసి,ఎంపీటీల వీడ్కోలు సమావేశం

## ముఖ్యఅతిదిగా ఎమ్మెల్యే రేవూరి

**పరకాల, నేటిధాత్రి :**
బుధవారం రోజున పరకాల మండల పరిషత్ లో ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంపీపీ,జడ్పిటిసి,ఎంపిటీసీల ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొని పదవీ కాలం పూర్తేనందున వారి సేవలను కొనియాడుతూ ఎంపీపీ తక్కళ్లపెల్లి స్వర్ణలత,జడ్పిటిసి సిలువేరు మొగిలి,ఎంపీటీసీలకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపిటీసీలు ఐదు సంవత్సరాల కాలాన్ని పూర్తి చేసుకుని పదవులకు వన్నెతెచ్చారని అభినందించారు.రాజకీయ ప్రస్థానంలో మరెన్నో ఉన్నతమైన పదవులు పొందాలని ఎంఎల్ఏ రేవూరి ప్రకాశ్ రెడ్డి కోరారు.ప్రజాప్రతినిధుల పదవీకాలం పూర్తి కావడంతో మండలంలోని సమస్యలను జిల్లా స్థాయి



లోకి తీసుకు వెళ్లే బాధ్యత అధికారులపైనే ఉందని వాటిని సక్రమంగా నిర్వహించి ప్రజలకు సేవ చేయాలని అధికారులకు సూచించారు. ఇప్పటినుంచి మండల అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో మండల అభివృద్ధికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. గ్రామాల అభివృద్ధి లో ఏమైన సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది,ఈజిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో

**చిట్యాల, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని చిట్యాల రెండవ కేంద్రంలో అంగన్వాడి టీచర్ భాగ్యమ్మ ఏర్పాటు చేసిన అక్షరాభ్యాస కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా ఎంపీటీసీ అనిల్, ఎంపీడీవో జయశ్రీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రమునకు మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల పిల్లలను కేంద్రానికి పంపించాలని ఆటపాట కథ ద్వారా మంచి క్రమశిక్షణతో కూడిన విద్యనందిస్తారని పిల్లలుఆరోగ్యంగా ఉండుటకు ప్రతి నెల బరువు ఎత్తు చూసి పోషణస్థాయి వివరాలను ఎప్పటికప్పుడు అంచనా వేసి అంటుజబ్బుల బారిన పడకుండా టీచర్స్ సరైన సూచనలు జారీ చేస్తారని, ప్రతిరోజు వేడివేడి భోజనం పప్పు కూరగాయలతో ఉడికించిన ఎగ్‌తో భోజనం తినిపిస్తారని, ప్రైవేట్ స్కూల్ కు పంపించకుండా



అంగన్వాడీ కేంద్రాలకు పంపిస్తే పిల్లలు ఆరోగ్యంగా శారీరకంగా ఎదుగుదలబాగుంటుందని వివరించారు, ఈ కార్యక్రమంలో ముగ్గురు పిల్లలకు అక్షరాభ్యాసం చేసి బాలమృతం ఎగ్స్ పంపిణీ చేసి పదవి కాలము ముగిసిన ఎంపీటీసీ అనిల్ కి ఘనంగా శాలువాతో అంగన్వాడీ టీచర్స్ సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జయప్రద టీచర్స్ సంధ్య భాగ్యలక్ష్మి అరుణ సుజాత భాగ్యమ్మ తల్లులు పిల్లలు పాల్గొన్నారు

# ప్రజా ప్రతినిధులు ప్రజలు మెచ్చుకునే విధంగా పనులు చేయాలి



**వీణవంక, (కరీంనగర్ జిల్లా), నేటిధాత్రి:**
ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి మాట్లాడుతూ...నన్ను గెలిపించినటువంటి, దేశయపల్లి, మల్లారెడ్డిపల్లి, ఐలాబాద్ ప్రజలకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అంతే కాకుండా మండలంలో నాకు ఎక్కువ మెజార్టీ రావడం జరిగింది. ఎక్కువ మెజార్టీ ఇచ్చినందుకు మా గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఎంపీటీసీని సన్మానించిన ఎమ్మెల్యే రేవూరి



**నడికూడ, నేటిధాత్రి :**
పరకాల నియోజకవర్గంలోని నడికూడ మండల కేంద్రంలో ఎంపీటీసీల ఆత్మీయ వీడుకోలు సమావేశంలో పరకాల అభివృద్ధి ప్రదాత, శాసనసభ సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి పాల్గొని నడికూడ మండలానికి చెందిన ఎంపీటీసీలకు వీడ్కోలు పలికారు.నర్సక్క పల్లి ఎంపీటీసీ బుర్ర దీప దేవేందర్ గౌడ్ ను ప్రత్యేకంగా సన్మానించి దీవించారు. రాబోయే ఎన్నికల్లో పోటీ చేసి ప్రజలకు సేవ చేయాలని పిలుపునిచ్చారు.

# పాకాలలో భారీ వాలుగా

**కొత్తగూడ, నేటిధాత్రి :**
మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని గాంధీనగర్ గ్రామ నికి చెందిన ఆదివాసీ యువకుడు పాకాల చెరువు లో చేపల వేట కు వెళ్లగా మనిషి నిలవేత్తు భారీ వాలుగా చేప వలకు చిక్కింది అది చూసిన గ్రామస్తులు గత రెండు మూడు సంవత్సరాలనుండి చేపలు ఎవ్వరు పట్టక పోయేసరికి భారీ పెరిగాయాని అంటున్నారు...






# బ్రీత్ అనలైజర్‌తో పారిపోయిన క్యాబ్ డ్రైవర్ అరెస్ట్

**హైదరాబాద్, నేటిధాత్రి:** డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో భాగంగా బ్రీత్ అనలైజర్‌తో పరీక్షిస్తుండగా.. ఆ పరికరంతో పారిపోయిన క్యాబ్ డ్రైవర్‌ను హైదరాబాద్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. అతడిని కే శ్రవణ్ కుమార్(27) అలియాస్ సన్నీగా పోలీసులు గుర్తించారు. పోలీసులు తనిఖీలు చేస్తుండగా, వారిని పక్కకు నెట్టేసి బ్రీత్ అనలైజర్‌తో శ్రవణ్ కుమార్ పారిపోయినట్లు నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాల్ తెలిపారు. మొత్తానికి అతన్ని ఇవాళ అరెస్టు చేశామని చెప్పారు. నిందితుడిపై 409/2024 %ఖ/ం% 353, 356, 379 ఐపీసీ సెక్షన్ల కింద బోయిన్‌పల్లి పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. నిందితుడి వద్ద బ్రీత్ అనలైజర్ పరికరాన్ని స్వాధీనం చేసుకున్నారు. మద్యం తాగి నడిపిన స్విఫ్ట్ డిజైర్ కారును కూడా సీజ్ చేశారు పోలీసులు. గత గురువారం రాత్రి బోయిన్‌పల్లి పోలీసులు పుల్లారెడ్డి ఇంటి సమీపంలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేస్తున్నారు. ఇంతలో ఓ కారులోని డ్రైవర్‌ను పరీక్షిస్తుండగా, బ్రీత్ ఎన్‌లైజర్‌తో ఆ మందుబాబు ఉడాయించాడు. చీకటిగా ఉండటం.. కారు స్పీడ్‌గా వెళ్లడంతో అతను ఎవరనేది గుర్తించలేకపోయారు. దీంతో ట్రాఫిక్ పోలీసులు బోయిన్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకొని.. దర్యాప్తు చేపట్టారు. ఎట్టకేలకు బుధవారం అతన్ని అరెస్టు చేశారు.

# ఎనిమిదేళ్లుగా శ్వాసనాళంలో 25 పైసల నాణెం

**లక్నో, నేటిధాత్రి:**

ఒక వ్యక్తి శ్వాసనాళంలో 25 పైసల నాణెం (25 చిక్కుకుంది. ఎనిమిదేళ్లుగా అక్కడ ఉండిపోయింది. చివరకు దీనిని గుర్తించిన డాక్టర్లు సర్జరీ ద్వారా ఆ నాణేన్ని బయటకు తీశారు. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో ఈ సంఘటన జరిగింది. 40 ఏళ్ల వ్యక్తి విండ్‌పైప్‌లో 25 పైసల నాణెం చిక్కుకోవడంతో ఏళ్లుగా ఇబ్బంది పడ్డాడు. బనారస్ హిందూ యూనివర్శిటీ (బీహెచ్‌యూ)లోని సుందర్‌లాల్ హాస్పిటల్ డాక్టర్లు దీనిని గుర్తించారు. 8 ఏళ్లుగా ఆ నాణెం శ్వాసనాళంలో చిక్కుకున్నట్లు తెలిసి షాక్ అయ్యారు. కార్డియో-థొరాసిక్ సర్జన్ ప్రొఫెసర్ సిద్ధార్థ్ లఖోటియా, ప్రొఫెసర్ ఎస్‌కే మాథుర్ నేతృత్వంలోని వైద్యుల బృందం మంగళవారం 20 నిమిషాల పాటు సర్జరీ చేశారు. వ్యక్తి శ్వాసనాళంలో చిక్కుకున్న 25 పైసల నాణేన్ని సురక్షితంగా బయటకు తీశారు. కాగా, పెద్దల్లో శ్వాసనాళంలోకి వస్తువులు ప్రవేశించడం చాలా అసాధారణమని డాక్టర్లు తెలిపారు. ఎనిమిది ఏళ్లుగా దీనిని గుర్తించలేదన్నారు. ఇలాంటి వాటి వల్ల ప్రాణహాని కలుగవచ్చని తెలిపారు. ఊపిరితిత్తులను దెబ్బతీయం, న్యుమోనియాకు దారి తీయడం వంటి ఇబ్బందులు తలెత్తుతాయని వివరించారు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లేదా ఇతర సమస్యల వల్ల కూడా రోగులు చనిపోయే అవకాశం ఉందని అన్నారు. మరోవైపు మరో వ్యక్తి శ్వాసనాళంలో పదేళ్లపాటు చిక్కుకున్న అల్మారా తాళంచెవిని కూడా బీహెచ్‌యూ డాక్టర్లు ఇటీవల విజయవంతంగా బయటకు తీశారు.



# మతమార్పిళ్లతో మైనార్టీలోకి మెజార్టీలు



**డేస్క్, నేటిధాత్రి:**

ప్రయాగ్‌రాజ్ (యూపీ), మతమార్పిళ్ల విషయంలో అలహాబాద్ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. మతమార్పిడి జరిగే మతపరమైన సమ్మేళనాలను వెంటనే ఆపకుంటే దేశంలోని మెజారిటీ జనాభా ఏదో ఒక రోజు మైనారిటీలుగా మారిపోతారని ఆందోళన వ్యక్తంచేసింది. ఓ గ్రామంలోని పలువురితో మతమార్పిడి చేయించినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న కైలాశ్ అనే నిందితుడి బెయిలు పిటిషన్‌ను తిరస్కరించిన జస్టిస్ రోహిత్ రాజన్ అగర్వాల్ మాట్లాడుతూ 'ప్రోపగేషన్' పదానికి ప్రచారం కల్పించడం అని అర్థమే కానీ, ఓ వ్యక్తిని తన మతం నుంచి మరో మతంలోకి మార్చడం కాదని స్పష్టం చేశారు. ఈ కేసులో కైలాశ్‌పై తీవ్రమైన ఆరోపణలున్నాయి. మతమార్పిడుల విషయాన్ని బయటపెట్టిన మహిళ, ఆమె సోదరుడితోపాటు గ్రామానికి చెందిన మరికొందరిని న్యూఢిల్లీలో జరిగిన ఓ సమావేశానికి తీసుకెళ్లిన నిందితుడు అక్కడ వారిని క్రైస్తవంలోకి మార్చేశాడు. విషయాన్ని బయటపెట్టిన మహిళ సోదరుడి ఆచూకీ ఇప్పటి వరకు లేదు.

# 5 సార్లు పాముకాటు అయినా బతికాడు!

**లక్నో, నేటిధాత్రి:**



పాములు పగబడతాయా? యూపీలోని ఫతేపూర్‌కు చెందిన వికాస్‌దూబే గురించి తెలిస్తే మాత్రం నిజమేనని అనుకోక మానరు. రెండునెలల్లో ఏకంగా ఐదుసార్లు అతడు పాముకాటు బారినపడ్డాడు. నాలుగుసార్లు కాటేశాక చోటు మారినా పాము అతడిని వదల్లేదు. జూన్ 2న రాత్రి ఇంట్లో తొలిసారి వికాస్‌ను పాము కాటేసింది. కుటుంబ సభ్యులు వెంటనే అతడిని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. చికిత్స అనంతరం కోలుకున్నాడు. 10న మరోమారు అతడు పాముకాటు బారినపడ్డాడు. చికిత్స తీసుకున్నాక పాములంటే అతడికి భయం పుట్టింది. నిత్యం అప్రమత్తంగా ఉండేవాడు. అయినప్పటికీ అదే నెల 17న మళ్లీ అతడిని పాము కాటేసింది. ఈసారి అతడు అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. మళ్లీ అదే దవాఖానలో చికిత్స పొందాడు. ఆ తర్వాత కొన్ని రోజులకే మళ్లీ పాము కాటేసింది. మళ్లీ వచ్చిన దూబేను చూసి వైద్యులు ఆశ్చర్యపోయారు. వైద్యులు, బంధువుల సలహా మేరకు దూబేను కుటుంబ సభ్యులు సొంత ఇంటికి దూరంగా ఫతేపూర్‌లోని రాధానగర్‌లో ఉంటున్న అతడి అత్తయ్య ఇంటికి తరలించారు. దురదృష్టం మరోమారు వెంటాడడంతో అక్కడ కూడా ఐదోసారి పాము కాటేసింది.

# యూనిఫాం తీసేసి మరీ ఆత్మహత్య చేసుకున్న ఏఎస్సై.

**కడప జిల్లా, నేటిధాత్రి:**

విషాదం చోటుచేసుకుంది. కమలాపురం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్సై నాగార్జునరెడ్డి రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నారు. ఎప్పటిలాగే నైట్ డ్యూటీ పూర్తి చేసుకున్న నాగార్జునరెడ్డి బుధవారం ఉదయం ఇంటికి బయల్దేరారు. మార్గమధ్యలో తాటిగొట్ల సమీపంలో రైలు కింద పడి బలవ్మరణానికి పాల్పడ్డారు. అయితే చనిపోయే ముందు ఆయన తన యూనిఫామ్‌ను తీసేశారు. దాన్ని నీట్‌గా మడతపెట్టి పక్కనబెట్టారు. అనంతరం రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నారు. కాగా, ఇది గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. నాగార్జున రెడ్డి ఆత్మహత్యతో తోటి పోలీసులు ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యారు. ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గవర్నమెంట్ ఆస్పత్రికి తరలించారు. ఏఎస్సై నాగార్జున రెడ్డి ఆత్మహత్యకు కారణాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై జిల్లా ఎస్సీ సిద్ధార్థ కౌశల్ ఆరా తీస్తున్నారు.



# రిటైర్డ్ జడ్జితో నిపుణుల కమిటీ వేయాలని 'సుప్రీం'లో పిటిషన్



**డేస్క్, నేటిధాత్రి:**

హత్రాస్ తొక్కిసలాట కేసు సుప్రీంకోర్టుకు చేరింది. ఘటనపై విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి పర్యవేక్షణలో ఐదుగురు సభ్యులతో కూడిన నిపుణుల కమిటీని వేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని హత్రాస్‌లో జరిగిన సత్సంగ్ సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 124 మంది మృత్యువాతపడ్డారు. 200 మందికిపైగా గాయపడ్డారు. భోలే భాబా అలియాస్ బాబా నారాయణ్ హరి సంస్థ ఈ సత్సంగ్‌ను నిర్వహించింది. మృతుల్లో ఏడుగురు చిన్నారులతో 100 మందికిపైగా మహిళలు ఉన్నారు. తొక్కిసలాటతో సత్సంగ్ జరిగిన ప్రాంతం మృతదేహాలతో మరుభూమిలా మారిందని న్యాయవాది విశాల్ తివారి పేర్కొన్నారు. జూలై 2 ఘటనపై స్టేటస్ రిపోర్ట్‌ను సమర్పించాలని.. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులతో పాటు నిర్వాహకులపై చర్యలు తీసుకునేలా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాన్ని ఆదేశించాలని సుప్రీంకోర్టును కోరారు. హత్రాస్‌లో మంగళవారం భోలే బాబా నిర్వహించిన శివారాధన కార్యక్రమం జరిగింది. సాయంత్రం సత్సంగం ముగిసిన తర్వాత.. హాజరైన భక్తులు భోలే బాబా దర్శనంతో పాటు ఆయన పాదాల చుట్టూ ఉన్న మట్టిని తీసుకునేందుకు వెళ్లే క్రమంలో ఒకరిపై ఒకరు పడడం తొక్కిసలాటకు దారితీసింది. దీంతో పలువురు ఊపిరిరాడక ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు, ఈ ఘటనపై ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# ఆగస్టు 15 నుంచి వందే భారత్ స్లీపర్ ట్రెయిన్స్ ట్రయల్ రన్..!

**డేస్క్, నేటిధాత్రి:**




ప్రయాణికుల సౌలభ్యం కోసం తక్కువ సమయంలో ఎక్కువ దూరం ప్రయాణించేలా కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే పలు మహానగరాల్లో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను అందుబాటులోకి తీసుకువచ్చింది. వీటికి వచ్చిన ఆదరణతో త్వరలోనే వందే భారత్ స్లీపర్ రైళ్లను అందుబాటులోకి తీసుకురావాలని కేంద్రం నిర్ణయించింది. ఈ రైళ్ల ట్రయల్ రన్ ఆగస్టు 15న ప్రారంభం కానుంది. తెలంగాణలో సికింద్రాబాద్ నుంచి వైజాగ్, సికింద్రాబాద్ టు తిరుపతి, కాచిగూడ-బెంగళూర్ మూడు వందే భారత్ రైళ్లు నడుస్తున్న విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు వందే భారత్ స్లీపర్ రైళ్లను కూడా కాచిగూడ, సికింద్రాబాద్ స్టేషన్ల నుంచి నడపాలని దక్షిణ మధ్య రైల్వే అధికారులు ప్రతిపాదించారు. ఇక కొత్తగా నడపనున్న వందే భారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను అత్యంత రద్దీ రూట్లైన కాచిగూడ-విశాఖ, కాచిగూడ-తిరుపతి, సికింద్రాబాద్-పుణె మార్గాల్లో నడపాలని ఉన్నతాధికారులు కోరుతున్నారు. కొత్త వందే భారత్ స్లీపర్ రైళ్లు 16 బోగీలతో నడపనున్నారు. ఇవి ఏసీ, నాన్ ఏసీ కోచ్‌లు కావడంతో టికెట్ ధరలు అందరికీ అందుబాటులో ఉంటాయని అధికారులు వెల్లడించారు.

# రోజూ దేవుడిని ప్రార్థిస్తున్నాడని



**కటక్, నేటిధాత్రి:** ఆరేండ్ల బాలికపై లైంగిక దాడి, హత్య కేసులో ఉరిశిక్ష పడ్డ దోషి శిక్షాకాలాన్ని ఒడిశా హైకోర్టు జీవిత ఖైదుగా మార్చింది. నిందితుడు దేవుడికి అంకితమైపోయి రోజూ పలుసార్లు ప్రార్థనలు చేస్తున్నందున అతడి శిక్షను తగ్గిస్తున్నట్టు పేర్కొంది. అలాగే ఈ కేసులో మరో నిందితుడిని నిర్దోషిగా విడుదల చేసింది. 2022లో ఒక బాలికపై లైంగిక దాడి చేయడమే కాక, ఆమెను హత్యచేసిన కేసులో ఆసిఫ్ అలీ (37), అఖిల్ అలీ (38)లకు మరణ శిక్ష విధిస్తూ ట్రయల్ కోర్టు తీర్పు చెప్పింది. తాజాగా హైకోర్టు దానిని జీవితఖైదుగా మార్చింది. 'నిందితుడు ప్రతిరోజూ అనేక పర్యాయాలు దేవుడికి ప్రార్థనలు చేస్తున్నాడు. తాను దేవుడికి లొంగిపోయినందున ఎలాంటి శిక్ష అనుభవించడానికైనా సిద్ధంగా ఉన్నట్టు తెలిపాడు' అని జస్టిస్‌లు సాహూ, ఆర్‌కే పట్నాయక్ పేర్కొన్నారు. అందుకే అతడి మరణశిక్షను జీవితఖైదుగా మారుస్తున్నట్టు తీర్పు చెప్పారు. బాధితురాలి కుటుంబానికి 10 లక్షల పరిహారాన్ని అందించాలని ఆదేశించారు.

# పూణెలో జికా వైరస్ కలకలం

**మహారాష్ట్ర, నేటిధాత్రి:**



మహారాష్ట్రలోని పూణె లో జికా వైరస్ కలకలం సృష్టిస్తోంది. ఇప్పటి వరకు ఆరు కేసులు నమోదయ్యాయి. ఈ వైరస్ బారినపడినవారిలో ఇద్దరు గర్భవతులు కూడా ఉన్నారు. దీంతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. మహారాష్ట్రలో జికా వైరస్ కేసుల దృష్ట్యా అన్ని రాష్ట్రాలకు అడ్వైజరీ జారీ చేసింది ముఖ్యంగా గర్భిని స్త్రీలకు వైరస్ పరీక్షలు నిర్వహించాలని అన్ని రాష్ట్రాలను కేంద్రం ఆదేశించింది. పాజిటివ్ తేలిన తల్లుల పిండాల పెరుగుదలను పర్యవేక్షించడం ద్వారా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కోరింది. ఇంటి ఆవరణలో ఏడిస్ దోమలు లేకుండా చూసేందుకు నోడల్ అధికారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని సూచించింది. నివాస ప్రాంతాలు, కార్యాలయాలు, పాఠశాలలు, నిర్మాణ స్థలాలు, సంస్థలు, ఆరోగ్య సౌకర్యాల్లో కీటకాలు లేకుండా నిఘా పెంచాలని, నియంత్రణ కార్యకలాపాలను తీవ్రతరం చేయాలని రాష్ట్రాలను కేంద్రం ఆదేశించింది. కాగా, జులై 1న పూణెలో ఇద్దరు గర్భిణులు సహా ఆరుగురికి జికా వైరస్ పాజిటివ్ తేలిన విషయం తెలిసిందే. నగరంలోని అరంద్వానే ప్రాంతంలో నాలుగు, ముంద్వా ప్రాంతంలో రెండు కేసులు నమోదయ్యాయి. రాష్ట్ర ఆరోగ్యశాఖ తెలిపిన వివరాల ప్రకారం అరంద్వానేలో మొదటి కేసు నమోదయింది. 46 ఏండ్ల డాక్టర్ తొలుత జికా వైరస్ బారిపడ్డారు. అనంతరం అతని కుమార్తె (15)కు వైరస్ సోకినట్లు వైద్య పరీక్షల్లో తేలింది. వీరిద్దిరితోపాటు ముంద్వాకు చెందిన ఇద్దరి రిపోర్టులు పాజిటివ్‌గా వచ్చాయి. ఈ నాలుగురితోపాటు అరంద్వానేకు చెందిన ఇద్దరు గర్భిణులకు జికా వైరస్ సోకినట్లు వైద్యులు గుర్తించారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు. జికా వైరస్ సోకిన ఆడ ఎడిస్ దోమ కుట్టడం వల్ల వ్యాధి సంక్రమిస్తుంది. ఈ వైరస్‌ను తొలిసారి 1947లో ఉగాండా అడవుల్లోని ఓ కోతిలో గుర్తించారు. ఆ తర్వాత ఆఫ్రికన్ దేశాలతోసహా భారత్, ఇండోనేషియా, మలేషియా, ఫిలిప్పీన్స్, థాయ్‌లాండ్, వియత్నాం లాంటి ఆసియా దేశాలకూ ఈ వ్యాధి వ్యాప్తి చెందింది. ఈ వైరస్ సోకినవారిలో జ్వరం, చర్మంపై దద్దుర్లు, కండరాలు, కీళ్ల నొప్పులు, తలనొప్పి, జీర్ణకోశ సంబంధ సమస్యలు, గొంతు నొప్పి, దగ్గు వంటి లక్షణాలు కనిపిస్తాయి.

# బీహార్‌లో కూలిన మరో బ్రిడ్జి

**డేస్క్, నేటిధాత్రి:**

ఎన్డీయే పాలిత బీహార్ లో వరుసగా బ్రిడ్జిలు కూలుతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా మరో బ్రిడ్జి కూలింది. సివాన్ జిల్లాలోని గండకి నదిపై నిర్మించిన ఈ చిన్న వంతెనలోని ఒక భాగం బుధవారం ఉదయం కూలిపోయింది. వంతెన కూలిపోవడానికి గల కచ్చితమైన కరాణాలపై విచారణ జరుపుతున్నట్లు డిప్యూటీ డెవలప్‌మెంట్ కమిషనర్ ముఖేష్ కుమార్ తెలిపారు. 'బుధవారం ఉదయం డియోరియా బ్లాక్‌లోని వంతెన యొక్క ఒక భాగం కూలిపోయింది. బ్రిడ్జి కూలడానికి గల ఖచ్చితమైన కారణాలు ఇప్పటివరకూ తెలియరాలేదు. సీనియర్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ సంఘటన తెల్లవారుజామున 5 గంటలకు జరిగింది. ప్రాథమిక సమాచారం ప్రకారం ఈ వంతెన 1982-83లో నిర్మించారు. గత కొన్ని రోజులుగా ఈ వంతెనపై మరమ్మతు పనులు జరుగుతున్నాయి' అని ఆయన తెలిపారు. కాగా, రాష్ట్రంలో వంతెన కూలిపోవడం 15 రోజుల వ్యవధిలో ఇది ఆరోది. సివాన్ జిల్లాలో 11 రోజుల వ్యవధిలో ఇది రెండో ఘటన కావడం గమనార్హం. గత నెల 22న సివాన్ జిల్లాలో చిన్నపాటి వంతెన ఒకటి కుప్పకూలింది. దారౌందా, మహారాజా గంజ్ బ్లాక్స్‌లోని రెండు గ్రామాలను కలుపుతూ కెనాల్‌పై కట్టిన ఈ బ్రిడ్జ్..చాలా ఏండ్ల క్రితం నాటిదని, కెనాల్‌లోని నీటి ప్రవాహ ధాటికి పిల్లర్లు దెబ్బతిని వంతెన కూలిందని జిల్లా కలెక్టర్ ముకుల్ కుమార్ గుప్తా తెలిపారు. జూన్ 27న కిషన్‌బాగ్ జిల్లాలో, జూన్ 23న తూర్పు చంపారన్ జిల్లాలో, 22న సిశాన్‌లో, 19న అరారియాలో ఇలాగే వంతెనలు కూలిపోయాయి. ఆ తర్వాత జూన్ 29న మధుబని ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న వంతెన ఒక్కసారిగా కూలిపోయింది. వరుసగా వంతెనలు కూలిపోతుండటంతో



ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నదులు, కాలువలపై నిర్మించిన వంతెనల పటిష్టతపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పబ్లిక్ వర్క్స్‌లో నాణ్యతా లోపాలు, అక్రమాల వల్లే ఈ ఘటనలు జరుగుతున్నాయని సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతున్నది. వరుస ప్రమాదాలతో అధికారులు కూడా ఒకింత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇవన్నీ ప్రమాదవశాత్తు కూలిపోయాయా..? లేక ఎవరైనా కావాలనే కూల్చి వేస్తున్నారా..? అనే కోణంలో దర్యాప్తు చేపడుతున్నారు.




# మహేష్ రాజమౌళి సినిమాలో విలన్‌గా మలయాళ స్టార్ నటుడు.?



దర్శక దిగ్గజం ఎస్ఎస్ రాజమౌళి గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. బాహుబలి, ఆర్ఆర్ఆర్ సినిమాలతో తెలుగు సినిమా రేంజ్‌ను హాలీవుడ్ వరకు తీసుకెళ్లాడు. ఇక ఆర్ఆర్ఆర్ సినిమా తర్వాత రాజమౌళి సినిమా ఎప్పుడు ఉంటుందా ఎప్పుడెప్పుడు చూద్దామా అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే టాలీవుడ్ హీరో మహేశ్‌బాబు తో సినిమా చేయనున్నట్లు రాజమౌళి ప్రకటించాడు. ఎస్ఎస్ఎంబీ 29గా వస్తున్న ఈ ప్రాజెక్ట్ హాలీవుడ్ స్థాయికి ఏ మాత్రం తగ్గకుండా ఉంటుందని రాజమౌళి అప్పట్లో వెల్లడించాడు. అయితే ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు స్టార్ట్ కాబోతుందనే దానిపై మాత్రం క్లారిటీ ఇవ్వలేదు జక్కన్న. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి పోస్ట్ ప్రోడక్షన్ పనులతో పాటు నటినటుల ఎంపిక జరుగుతుంది.

# భాగ్యనగరిలో పుష్ప-2



అల్లు అర్జున్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న 'పుష్ప-2' చిత్రం శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్నది. ప్రేక్షకులు ఎంతగానో ఆతృతగా ఎదురుచూస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రం డిసెంబర్ 6న ప్రేక్షకుల ముందుకురాబోతున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం షూటింగ్ తుదిదశలో ఉంది. హైదరాబాద్‌లో వేసిన ప్రత్యేకమైన సెట్‌లో కొన్ని కీలకఘట్టాలను తెరకెక్కిస్తున్నారని తెలిసింది. ఇందులో హీరో అల్లు అర్జున్ కూడా పాల్గొంటున్నారని సమాచారం. 'పుష్ప' సాధించిన అఖండ విజయంతో సీక్వెల్‌పై ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా భారీ హైప్ నెలకొని ఉంది. ప్రచార చిత్రాలు, పాటలకు అద్భుతమైన స్పందన లభించడంతో సినిమాపై అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. రష్మిక మందన్న, ఫహాద్ ఫాజిల్, సునీల్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి దేవిశ్రీప్రసాద్ సంగీతాన్నందిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తున్నది.

# భల్లాలదేవుడితో తలపడనున్న నాని?



విశ్వక్‌సేన్‌తో 'హిట్' మొదలుపెట్టి, అడివిశేషు 'హిట్2'తో డబుల్ సక్సెస్‌లను అందుకొని దర్శకుడిగా తనకంటూ ఓ గుర్తింపును తెచ్చుకున్నారు శైలేష్ కొలను. 'హిట్' ఫ్రాంచైజీ అంటే ప్రేక్షకుల్లో అంచనాలు స్కైలెవల్లో ఉన్నాయి. దానికి తగ్గట్టే నాని కేరక్టర్ ఎంట్రన్స్‌తో 'హిట్2'ను ముగించాడు శైలేష్. ఈ ఫ్రాంచైజీకి నిర్మాత అయిన నాని.. ఈ మూడో పార్ట్‌లో హీరోగా కనిపిస్తాడని ఆడియన్స్ ఫిక్స్ అయిపోయారు. సైకో కిల్లర్ నేపథ్యంలో సాగే ఇన్వెస్టిగేటీవ్ డ్రామాలుగా గత రెండు పార్టులు సాగాయి. మూడో పార్ట్ కూడా అదేకోవలో సరికొత్త ఇన్విస్టిగేటీవ్ డ్రామాగా ఉండనుందని వార్తలు వస్తున్నాయి. ఇదిలావుంటే.. ఈ పార్ట్‌లో ప్రతినాయకుడైన సైకోకిల్లర్‌గా రానా నటిస్తున్నట్టు ఇన్‌సైడ్ టాక్. శైలేష్ కథ కూడా పూర్తి చేశారని, నాని, రానాలకు కథ బాగా నచ్చిందని సమాచారం. ప్రస్తుతం నాని 'సరిపోదా శనివారం' సినిమాలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా తర్వాత 'దసరా' దర్శకుడు శ్రీకాంత్ ఓదెల సినిమా ఉంటుందని తెలుస్తున్నది. అలాగే శేఖర్ కమ్ముల దర్శకత్వంలో కూడా ఆయన నటించనున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఈ ప్రాజెక్ట్స్ మధ్యలోనే 'హిట్ 3' కూడా పూర్తి చేయాలని నాని భావిస్తున్నారట. మరి ఏమవుతుందో చూడాలి.

# కీర్తిసురేశ్-అట్లీ సినిమాలో సల్మాన్ ఖాన్..!



కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ కుమార్ బాలీవుడ్ యాక్టర్ వరుణ్ ధవన్ తో బేబీ జాన్ సినిమా తెరకెక్కిస్తున్నాడని తెలిసిందే. ఈ మూవీలో నేషనల్ అవార్డు విన్నింగ్ హీరోయిన్ కీర్తి సురేశ్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. వామికా గబ్బి మరో ఫీ మేల్ లీడ్ రోల్‌లో కనిపించనుంది. ఈ చిత్రాన్ని డిసెంబర్ 25న ప్రపంచవాప్తంగా క్రిస్మస్ కానుకగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు తెలియజేస్తూ లాంచ్ చేసిన పోస్టర్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. వరుణ్ ధవన్ గుండాలతో తలపడుతున్న స్టిల్ సినిమాపై హైప్ క్రియేట్ చేస్తోంది. తాజాగా మేకర్స్ ఆసక్తికర అప్‌డేట్ అందించారు. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ యాక్టర్ సల్మాన్ ఖాన్ గెస్ట్ రోల్‌లో నటిస్తున్నాడు. అట్లీ డైరెక్షన్‌లో సల్మాన్ ఖాన్ ఇటీవలే ఓ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని తెలిసిందే. అంతకంటే ముందే అట్లీ తొలిసారిగా హిందీలో నిర్మిస్తున్న బేబీ జాన్‌లో సల్లూ భాయ్ కామియో రోల్‌లో కనిపించనుండటంతో అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. వరుణ్ ధవన్, సల్మాన్ ఖాన్‌పై వచ్చే సీక్వెన్స్‌ను ఆగస్టులో షూట్ చేయనున్నట్టు బీటౌన్ సర్కిల్ టాక్. ఈ రక్తపాతం మరింత రక్తస్రావం కానుంది..అద్భుతమైన యాక్షన్ ఎంటర్‌టైనర్ క్రిస్మస్ కానుకగా వస్తోందని ఇప్పటికే తెలియజేశాడు అట్లీ. బేబీ జాన్ చిత్రానికి కోలీవుడ్ డైరెక్ట్ కాలీస్ దర్శకత్వం వహిస్తున్నాడు.ఈ మూవీ నుంచి ఇటీవలే లాంఛ్ చేసిన ఫస్ట్ లుక్ ప్రేక్షకులను ఇంప్రెస్ చేస్తోంది. ఈ మూవీకి థమన్ సంగీతం అందిస్తున్నాడు.. సినీ1 స్టూడియోస్, జియో స్టూడియోస్‌తో కలిసి ప్రియాఅట్లీ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. బేబీజాన్ కీర్తిసురేశ్ బాలీవుడ్ డెబ్యూ సినిమా కావడం విశేషం.

# ఇప్పుడేకాదు 20ఏళ్ల క్రితం కూడా ఇంతే



'అపూర్వ రాగంగళ్' నుంచి మొదలైన అపూర్వ స్నేహబంధం కమల్‌హాసన్, రజనీకాంత్‌లది. వీరిద్దరిలో కమల్ నటుడిగా సీనియరే అయినా.. కెరీర్ పరంగా బ్రేక్ అందుకుంది మాత్రం ఇద్దరూ దాదాపు ఒకేసారి. వీరిద్దరికీ గాడ్‌ఫాదర్ ఒకరే.. ఆయనే మహాదర్శకుడు కె.బాలచందర్. కెరీర్ తొలినాళ్లలో ఇద్దరూ కలిసి చాలా సినిమాల్లో నటించారు. కాలక్రమేణా నటులుగా ఇద్దరూ చెరోదారి ఎంచుకున్నారు. కమల్ విభిన్నమైన పాత్రలతో దేశం గర్వించదగ్గ మహానటుడిగా ఎదిగితే.. రజనీ మాస్ పాత్రలతో సౌతిండియన్ సూపర్‌స్టార్‌గా అవతరించారు. ఏదేమైనా ఇద్దరూ ఇద్దరే. ఇటీవల తమ స్నేహానుబంధం గురించి కమల్‌హాసన్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. 'మేమిద్దరం ఒకే గురువు వద్ద విద్య నేర్చుకున్న శిష్యులం. అప్పుడు ఇప్పుడు ఎప్పుడూ మా మధ్య అసూయకు స్థానంలేదు. పోటీతత్వం మాత్రమే ఉంది. దశాబ్దాల స్నేహం మాది. ఎన్నో సినిమాల్లో కలిసి నటించాం. ఒక దశలో కలిసి నటించకూడదని అనుకున్నాం. ఎందుకంటే నటులుగా మా మార్గాలు మారాయి. కానీ ఎప్పుడూ కూడా ఒకరినొకరం చులకన చేసుకోలేదు. ఇప్పుడు పెద్దవాళ్లం అయ్యాం కనుక ఇలా అంటున్నానని అనుకో వద్దు. 20ఏళ్ల క్రితం కూడా మేం ఇంతే..' అంటూ నవ్వుతూ చెప్పారు కమల్‌హాసన్.

# ఆమెను స్ఫూర్తిగా తీసుకుంటా



అచ్చ తెలుగు అందం శ్రీలీల అనతికాలంలోనే టాలీవుడ్ అగ్ర కథానాయికల్లో ఒకరిగా ఎదిగింది. గత కొంతకాలంగా ఈ భామ నటించిన చిత్రాలు ఆశించిన స్థాయిలో విజయాలు సాధించలేకపోయినా ..యూత్‌లో ఆమెకున్న క్రేజ్ ఏ మాత్రం తగ్గలేదు. ప్రస్తుతం ఈ సొగసరి తమిళ, హిందీ భాషల్లో అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమవుతున్నది. అక్కడ అవకాశాల కోసం ప్రయత్నాలు ఆరంభించింది. అగ్ర హీరో అజిత్ సరసన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' చిత్రం ద్వారా తమిళంలో అరంగేట్రం చేయబో తున్నదనే వార్తలొచ్చాయి. అయితే ఈ విషయాన్ని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. ఇటీవల చెన్నైలో జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైన శ్రీలీల మీడియాతో పలు ఆసక్తికరమైన విషయాలను పంచుకుంది తమిళ ఇండస్ట్రీలో ఎంట్రీ కోసం ఆతృతగా ఎదురుచూ స్తున్నానని తెలిపింది. తమిళంలో తాను నయనతార నటనను బాగా ఇష్టపడతానని, ఆమె తరహాలో లేడీ ఓరియెంటెడ్ సినిమాల్లో నటించాలనుందని తెలిపింది. నటనకు సంబంధించిన చాలా అంశాల్లో తాను నయనతారను స్ఫూర్తిగా తీసుకుంటానని, ప్రస్తుతం తెలుగు, తమిళ భాషల్లో కొన్ని చిత్రాలు చర్చల దశలో ఉన్నాయని శ్రీలీల పేర్కొంది.

# రూల్స్ బ్రేక్ చేసింది!



సినిమా ప్రచార కార్యక్రమాల్లో తారలతో పాటు కొందరు సాంకేతిక నిపుణులు కూడా పాల్గొనడం ఆనవాయితీ. అయితే అగ్ర కథానాయిక నయనతార మాత్రం ఈ నియమాన్ని అస్సలు పాటించదు. గత కొన్నేళ్లుగా ఈ అమ్మడు సినిమా ప్రమోషనల్ ఈవెంట్స్‌కు దూరంగా ఉంటున్న విషయం తెలిసిందే. ప్రాజెక్ట్‌కు ఓకే చేసే ముందే తాను ప్రచారానికి రాననే కండీషన్‌ను పెడుతుంది భామ. చిరంజీవి, షారుక్‌ఖాన్ వంటి అగ్ర హీరోల సినిమాలైనా సరే.. ప్రమోషన్స్‌కి మాత్రం నయన్ రాదు. అయితే.. తాజాగా ఈ రూల్‌ని బ్రేక్ చేసింది నయన్. తమిళ చిత్రం 'నేసిప్పయ' ప్రమోషనల్ ఈవెంట్‌లో ఆమె పాల్గొంది. విష్ణువర్ధన్ దర్శకత్వంలో అదితి శంకర్ ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రం త్వరలో విడుదలకు సిద్ధమవుతున్నది. ఈ మూవీ ప్రమోషన్‌లో నయనతార పాల్గొనడానికి ఓ కారణం ఉందట. విష్ణువర్ధన్ దర్శకత్వం వహించిన 'బిల్లా' చిత్రంతోనే నయనతార మంచి స్టార్‌డమ్‌ను సంపాదించుకుంది. పైగా దర్శకుడు విష్ణువర్ధన్ తన కుటుంబ సభ్యుడిలాంటివాడని, తన మీద అభిమానంతోనే ప్రమోషనల్ ఈవెంట్‌లో పాల్గొన్నానని నయనతార పేర్కొంది. ఇదిలావుంటే తాజాగా 'మహారాజ'ఫేం మిథిలన్ సామినాథన్ చెప్పిన లేడీ ఓరియెంటెడ్ కథను నయన్ ఓకే చేసిందట. 'మహారాజ'తో విజయాన్ని అందుకున్న మిథిలన్‌తో సినిమా చేస్తుండటం పట్ల నయన్ అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.




# హైదరాబాద్ సెయిలింగ్ వీక్ ఆరంభం



హైదరాబాద్, ఆట ప్రతినిధి: ప్రతిష్టాత్మక హైదరాబాద్ సెయిలింగ్ వీక్ పోటీలు మంగళవారం నుంచి ఘనంగా మొదలయ్యాయి. హుస్సేన్‌సాగర్ వేదికగా జరుగుతున్న 38వ ఎడిషన్ పోటీల ప్రారంభ కార్యక్రమానికి సీనియర్ కల్నల్ కమాండెంట్,లెఫ్టినెంట్ జనరల్ జేఎస్ సిదానా హాజరయ్యారు. ఐఎల్‌సీఏ 7, ఐఎల్‌సీఏ 6, ఐఎల్‌సీఏ 4 విభాగాలలో పోటీలు జరుగుతాయి. ఈ ఏడాది జరిగే పోటీలు సెయిలర్లకు యాచింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (వైఏఐ) ర్యాంకింగ్ ఈవెంట్‌గా ఉపయోగపడనున్నాయి.



# ఈనెల 27 నుంచి డ్యూరాండ్ కప్



కోల్‌కతా ఆసియాలోనే అత్యంత పురాతనమైన ఫుట్‌బాల్ టోర్నీగా గుర్తింపుపొందిన డ్యూరాండ్ కప్ ఈనెల 27 నుంచి మొదలవనుంది. 133వ ఎడిషన్‌గా జరుగనున్న ఈ ప్రతిష్టాత్మక టోర్నీని జులై 27 నుంచి ఆగస్టు 31 దాకా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 24 జట్లు పాల్గొనబోయే ఈ మెగా టోర్నీలో ఇండియన్ సూపర్ లీగ్, ఐ-లీగ్ జట్లతో పాటు పలు అంతర్జాతీయ జట్లు పోటీపడే అవకాశముంది. ఈసారి కోల్‌కతా, కోక్రఝర్ (అస్సోం)తో పాటు కొత్తగా జంషెడ్‌పూర్, షిల్లాంగ్ మ్యాచ్‌లకు ఆతిథ్యమిస్తున్నాయి. 24 జట్లు ఆరు గ్రూపులుగా విడిపోయి తలపడబోయే ఈ టోర్నీ రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో జరుగుతుంది.

# వొండ్రుసోవాకు షాక్

- తొలి రౌండ్‌లోనే డిఫెండింగ్ చాంపియన్ ఔట్
- వింబుల్డన్‌లో సంచలనం
- మొదటి రౌండ్‌లోనే నాగల్ నిష్క్రమణ

లండన్: రెండ్రోజుల క్రితమే మొదలైన వింబుల్డన్‌లో పెను సంచలనం నమోదైంది. ఈ ఏడాది మహిళల సింగిల్స్‌లో డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగిన చెక్ రిపబ్లిక్ అమ్మాయి మర్కెట వొండ్రుసోవా 4-6, 2-6తో అన్‌సీడెడ్ జెస్సికా మనెరొ (స్పెయిన్) చేతిలో పరాభవం పాలైంది. సెంటర్ కోర్టు వేదికగా 66 నిమిషాల్లోనే ముగిసిన ఈ మ్యాచ్‌లో వొండ్రుసోవా కనీస పోరాట పటిమ కూడా చూపకుండా వెనుదిరిగింది. టెన్నిస్‌లో ఓపెన్ శకం మొదలయ్యాక వింబుల్డన్‌లో 1994 (స్టెఫీ గ్రాఫ్) తర్వాత డిఫెండింగ్ చాంపియన్ తొలి రౌండ్‌లోనే ఇంటిబాట పట్టడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. గతేడాది జరిగిన ఈ టోర్నీలో అనూహ్యమైన ఆటతీరుతో తనకంటే మెరుగైన ఆటగాళ్లను మట్టికరిపించి చాంపియన్‌గా నిలిచిన వొండ్రుసోవా ఈసారి మాత్రం మొదటి రౌండ్‌కే నిష్క్రమించింది. 21 ఏండ్ల స్పెయిన్ అమ్మాయి మనెరొ ఆరంభం నుంచే ఆధిక్యం చెలాయిస్తూ వరుస సెట్లతో పాటు మ్యాచ్‌నూ సొంతం చేసుకుంది. పురుషుల సింగిల్స్ తొలి రౌండ్‌లో రెండో సీడ్, గతేడాది రన్నరప్ నొవాక్ జొకోవిచ్ 6-1, 6-2, 6-2తో అన్‌సీడెడ్ కొప్రివాపై అలవోకగా గెలిచాడు. నాలుగో సీడ్ అలెగ్జాండర్ జ్వెరెవ్ (జర్మనీ) 6-2, 6-4, 6-2తో రాబర్టొ (స్పెయిన్) పై విజయం సాధించాడు. కానీ ఆరో సీడ్ ఆండ్రీ రుబ్లెవ్ 4-6, 7-5, 2-6, 6-5 (5/7)తో అర్జెంటీనా ఆటగాడు ఫ్రాన్సిస్కో కొమెసన చేతిలో ఓడాడు. భారత యువ టెన్నిస్ ప్లేయర్ సుమిత్ నాగల్ 2-6, 6-3, 3-6, 4-6తో మియొమిర్ కెక్‌మనోవిక్ (సెర్బియా) చేతిలో పరాభవం పాలై తొలి రౌండ్‌లోనే నిష్క్రమించాడు.

# చలో జింబాబ్వే

- తొలి రెండు మ్యాచ్‌లకు జట్టులో స్వల్ప మార్పులు
- సాయి, జితేశ్, హర్షిత్‌కు పిలుపు
- హరారేకు బయల్దేరిన యువ భారత్



ముంబై: పదిహేడేండ్ల సుదీర్ఘ విరామం తర్వాత టీ20 ప్రపంచకప్ గెలిచిన మూడ్ నుంచి అభిమానులు ఇంకా బయటకు రాకముందే భారత జట్టు మరో పర్యటనకు వెళ్లింది. సీనియర్ల గైర్హాజరీలో కుర్రాళ్లు జింబాబ్వేతో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడేందుకు కుర్రాళ్లతో కూడిన యువ భారత్ మంగళవారం ముంబై విమానాశ్రయం నుంచి ప్రత్యేకవిమానంలో హరారే బయల్దేరింది. రియాన్ పరాగ్, తుషార్ దేశ్‌పాండే, అభిషేక్ శర్మ, రుతురాజ్, బిష్ణోయ్ వంటి యువకులతో కూడిన ఈ జట్టుకు నేషనల్ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ) చీఫ్ వీవీఎస్ లక్ష్మణ్ హెడ్‌కోచ్‌గా వ్యవహరించనున్నాడు.

### ముగ్గురికి పిలుపు:

ప్రపంచకప్ గెలిచిన జట్టులో సభ్యులుగా ఉన్న సంజూ శాంసన్, యశస్వీ జైస్వాల్, శివమ్ దూబె తుఫాను కారణంగా బార్బడోస్‌లోనే ఆగిపోవడంతో తొలి రెండు టీ20లకు ఆ ముగ్గురూ దూరమయ్యారు. దీంతో బీసీసీఐ వారి స్థానాలను ఐపీఎల్‌లో అదరగొట్టిన సాయి సుదర్శన్, జితేశ్ శర్మ, హర్షిత్ రాణాతో భర్తీ చేసింది. లండన్‌లో కౌంటీ క్రికెట్ ఆడుతున్న సాయి బీసీసీఐ ఆదేశాలతో లండన్ నుంచి హుటాహుటిన హరారే విమానమెక్కాడు. భారత్‌కు వచ్చాక శాంసన్, జైస్వాల్, దూబె జింబాబ్వే వెళ్లనున్నారు. మిగిలిన మూడు మ్యాచ్‌ల నాటికి ఆ ముగ్గురూ అందుబాటులో ఉంటారని బీసీసీఐ పేర్కొంది. ఇక జింబాబ్వే టూర్‌లో భారత జట్టుకు సారథిగా వ్యవహరించనున్న శుభ్‌మన్ గిల్ అమెరికా నుంచి నేరుగా హరారేకు వెళ్లాడు.
రోహిత్, కోహ్లీ, జడేజా వంటి సీనియర్లు టీ20 ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన నేపథ్యంలో జట్టులో స్థానం సుస్థిరం చేసుకునేందుకు కుర్రాళ్లకు ఈ పర్యటన కీలకం కానుంది. ఈనెల 6 నుంచి 14 దాకా జరుగబోయే ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు హరారే ఆతిథ్యమివ్వనుంది.

# క్వార్టర్స్‌కు పోర్చుగల్



ఫ్రాంక్‌ఫర్ట్: యూరో కప్‌లో పోర్చుగల్ క్వార్టర్స్‌కు దూసుకెళ్లింది. మంగళవారం ఉత్కంఠగా జరిగిన రౌండ్ ఆఫ్ 16 పోరులో పోర్చుగల్ 3-0తో స్లోవేనియాను ఓడించింది. పెనాల్టీ షూటౌట్ ద్వారా తేలిన ఈ మ్యాచ్ ఆద్యంతం ఉత్కంఠగా సాగింది.మ్యాచ్ నిర్దేశిత సమయం(90 నిమిషాలు)తో పాటు ఎక్స్‌ట్రా టైమ్‌లోనూ ఇరుజట్లూ గోల్ చేయలేకపోవడంతో పెనాల్టీ షూటౌట్ ద్వారా ఫలితాన్ని తేల్చాల్సి వచ్చింది. షూటౌట్‌లో పోర్చుగల్ నుంచి క్రిస్టియానో రొనాల్డో, బ్రూనో ఫెర్నాండెజ్, బెర్నార్డో సిల్వ గోల్స్ చేయగా స్లోవేనియా తరపున జొసిఫ్, బల్కొవెక్, బెంజిమెన్ కొట్టిన గోల్స్‌ను పోర్చుగల్ గోల్ కీపర్ డియాగొ కొస్టా అద్భుతంగా అడ్డుకుని తన జట్టును క్వార్టర్స్ చేర్చాడు. అయితే ఈ మ్యాచ్ ఎక్స్‌ట్రా టైమ్‌లో వచ్చిన పెనాల్టీ కిక్ అవకాశాన్ని మిస్ చేసుకోవడంతో రొనాల్డో కన్నీటిపర్యంతమయ్యాడు.ఈ సందర్భంగా స్టాండ్స్‌లో మ్యాచ్ చూస్తున్న అతడి తల్లి సైతం కన్నీళ్లు పెట్టుకోవడం నెటిజన్లను కలిచివేసింది. కానీ షూటౌట్‌లో మాత్రం రొనాల్డో ఆ తప్పు చేయలేదు. ఇక రౌండ్ ఆఫ్ 16లో బెల్జియంను 0-1తో ఓడించిన ఫ్రాన్స్‌తో క్వార్టర్స్‌లో పోర్చుగల్ అమీతుమీ తేల్చుకోనుంది. స్పెయిన్, జర్మనీ, ఇంగ్లండ్, స్విట్జర్లాండ్ సైతం క్వార్టర్స్ చేరాయి.

# వరల్డ్ కప్ వస్తోంది

17 ఏండ్ల (2007) తర్వాత టీ20 వరల్డ్ కప్‌ను భారత్ ముద్దాడింది. శనివారం దక్షిణాఫ్రికాతో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించింది. దీంతో యావత్ దేశం సంబరాలు చేసుకుంటోంది. టీ20 ప్రపంచకప్‌ను గెలుచుకున్న తర్వాత భారత జట్టు స్వదేశానికి తిరిగి వచ్చేందుకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో బీసీసీఐ టీ20 ప్రపంచ కప్ 2024 ట్రోఫీకి సంబంధించిన ఓ ప్రత్యేక వీడియోను ఎక్స్ వేదికగా పంచుకుంది. 'వరల్డ్ కప్ వస్తోంది' అంటూ వీడియోకు క్యాప్షన్ ఇచ్చింది. బెరిల్ హరికేన్ ముప్పుతో మూడు రోజులుగా ద్వీప దేశం బార్బడోస్ (%ద్ఘుతీఝుఎశీం%)లో చిక్కుకుపోయిన భారత క్రికెట్ జట్టు ఎట్టకేలకు స్వదేశానికి బయల్దేరినట్లు తెలిసింది. ఇవాళ సాయంత్రం భారత జట్టు ఢిల్లీలో ల్యాండ్ కావాల్సి ఉంది. అయితే, అనుకోని పరిస్థితుల కారణంగా వీరి ప్రయాణం కాస్త ఆలస్యమైంది. గురువారం ఉదయం 6 గంటలకల్లా ఢిల్లీలో ల్యాండ్ కానున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. కాగా, వెస్టిండీస్‌లోని బ్రిడ్జిటౌన్‌లో గత నెల 29న శనివారం దక్షిణాఫ్రికాతో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించింది. చివరి ఓవర్ వరకూ నరాలుతెగే ఉత్కంఠతో హెూరాహెూరీగా సాగిన ఫైనల్ పోరులో భారత్ 7 పరుగుల తేడాతో సఫారీలను మట్టికరిపించింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 176 పరుగులు చేసింది. పొట్టి ఫార్మాట్ ఫైనల్ మ్యాచ్‌లో ఇంతవరకు ఇదే అత్యధిక స్కోరు. ఆ తరువాత బ్యాటింగ్‌కు దిగిన సఫారీలు 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 169 పరుగులు మాత్రమే చేయగలిగారు. దీంతో 17 ఏండ్ల (2007) తర్వాత టీ20 వరల్డ్ కప్‌ను భారత్ ముద్దాడింది. గత రెండు ప్రపంచకప్‌లలో తమను దెబ్బకొట్టిన ఆస్ట్రేలియా, ఇంగ్లండ్‌ను ఇంటికి పంపిన రోహిత్ సేన.. ఫైనల్‌లో సమిష్టి ఆటతీరుతో సఫారీలను మట్టికరిపించింది. పురుషుల క్రికెట్‌లో భారత్ ఐసీసీ కప్‌ను అందుకోవడం ఇది నాలుగోసారి. వన్డే క్రికెట్‌లో రెండుసార్లు ప్రపంచ చాంపియన్‌గా నిలిచిన భారత్, పొట్టి ఫార్మాట్‌లో కూడా దానిని సమం చేసింది. దీంతో యావత్ భారతావని సంబురాల్లో మునిగి తేలుతోంది. ఇక సొంతగడ్డపై భారత జట్టుకు ఘన స్వాగతం పలికేందుకు యావత్ దేశం సిద్ధంగా ఉంది. ఇక మ్యాచ్ అనంతరం జులై 1న వారు అక్కడి నుంచి బయల్దేరి రావాల్సి ఉంది. అయితే, బెరిల్ తుఫాన్ కారణంగా అక్కడ చిక్కుకుపోయారు.





# ప్రపంచ నెంబర్ వన్ ఆల్‌రౌండర్‌గా హార్దిక్ పాండ్యా

ఐసీసీ తాజాగా టీ20 ర్యాంకింగ్స్‌ను బుధవారం విడుదల చేసింది. టీమిండియా టీ20 వైస్ కెప్టెన్ హార్దిక్ ప్యాండ్యా ప్రపంచ నెంబర్ వన్ ఆల్‌రౌండర్‌గా నిలిచాడు. శ్రీలంకు చెందిన వనిందు హసరంగను అధిగమించి నెంబర్ వన్ స్థానానికి చేరాడు. టీ20 వరల్డ్ కప్‌లో అద్భుతమైన ఆటతీరును కనబరిచిన పాండ్యా.. రెండు స్థానాలు మెరుగుపరుచుకొని 222 పాయింట్లతో హసరంగతో సమానంగా నిలిచాడు. వరల్డ్ కప్‌లో ఆటు బ్యాట్‌తో, ఇటు బాల్‌తో మెరుగైన ప్రదర్శన చేశాడు. లోయర్ ఆర్డర్‌లో బ్యాట్‌తో ఆకట్టుకోగా.. అదే సమయం లో జట్టుకు అవసరమైన సమయంలో బంతితో నూ మ్యాజిక్ చేశాడు. 150 కంటే ఎక్కువ స్ట్రయిక్ రేట్‌తో 144 పరుగులు చేయడంతో పాటు 11 వికెట్ల తీశాడు. కీలమైన ఫైనల్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా బ్యాటర్లు క్లాసెన్, డేవిడ్ మిల్లర్‌తో పాటు రబా డా వికెట్లు తీసి మ్యాచ్ ఐసీసీ టీ20 వరల్డ్ కప్ టైటిల్‌ను నెగ్గేందుకు సహకారం అందించాడు. ఆల్‌రౌండర్ ర్యాంకింగ్స్‌లో టాప్ టెన్‌లో హసరంగ, మార్కస్ స్టోయినిస్, సికందర్ రజా, షకీబ్ అల్ హసన్, మహ్మద్ నబీ, దీపేంద్ర సింగ్, లియామ్ లివింగ్‌స్టోన్, ఐడెన్ మార్క్‌రమ్, మోయిన్ అలీ ఉన్నారు. ఇక టీ20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో ఆదిల్ రషీద్ మొదటి స్థానంలో ఉన్నాడు. అన్రిచ్ నోర్ట్జే రెండో స్థానానికి చేరుకున్నాడు. ఏడు స్థానాలు మెరుగుపరుచుకొని రెండోస్థానానికి ఎగబాగాడు. ఇక ప్రపంచకప్‌లో 15 వికెట్లతో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డును గెలుచుకున్న టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా 12 స్థానాలు మెరుగుపరుచుకొని 12వ స్థానానికి చేరుకున్నాడు. టాప్-10 బౌలర్లలో అక్షర్‌పటేల్, కుల్దీప్ యాదవ్ చోటు సంపాదించారు. టీ20 ప్రపంచకప్‌లో మెరుగైన ప్రదర్శన చేసిన అర్షదీప్ సింగ్ 13వ స్థానానికి చేరాడు. ఇక శ్రీలంక బౌలర్ హసరంగ రెండో స్థానంలో ఉండగా.. ఆఫ్ఘన్ ఆల్ రౌండర్ రషీద్ ఖాన్ మూడోస్థానంలో ఉన్నాడు.




## ఆ తొమ్మిది మందిని తప్పించరా!

# కొండగట్టు "అంజన్న" సన్నిధిలో అక్రమార్కులు!



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

## "అంజన్న"కే "శఠగోపం పెట్టినా" వదిలేస్తారా.!

## "నేటిధాత్రి" చేతిలో "18 పేజీల" విజిలెన్స్ రిపోర్ట్..

### ▸▸కొండగట్టుకు గ్రహణం పట్టిస్తున్న దుష్ట గ్రహాలు.!

### ▸▸పదేళ్లయినా విజిలెన్స్ రిపోర్టును పట్టించుకోరా.!

## ▸▸దోషులని తేలినా తప్పించరా.!




హైదరాబాద్,నేటిధాత్రి:

ప్రపంచంలోని కోట్లాది మంది హిందులలో ఒక్కొక్కరు ఎంతో మంది దేవుళ్లను కొలుస్తుంటారు. తమ ఇలవేల్పులుగా దేవుళ్లకు పూజలు నిర్వహిస్తుంటారు. మొత్తం హిందువులు ఆంజనేయ స్వామిని మాత్రం అందరూ కొలుస్తుంటారు. కారణం హనుమంతుడు ఆపద మొక్కులు తీర్చుతాడని నమ్మకం. భయం పోగడతాడని అంచెంచల విశ్వాసం. పిల్లలు పుట్టిన తర్వాత ఎలాంటి గాలి సోకుంగా, దిష్టి తగలకుండా, ఎలాంటి చెడు చూపులు ఆ పిల్లల మీద పడకుండా ఆంజనేయ స్వామి లాకెట్‌ను మెడలో వేస్తారు. ఆ పిల్లల ఆలనా,పాలన అంతా ఆ అంజన్న చూసుకుంటాడని ప్రగాఢంగా నమ్ముతారు. కేవలం మన దేశంలోనే వుండే హిందులే కాదు, ప్రపంచంలో వుండే హిందులంతా కొలిచే దైవం ఆంజనేయ స్వామి మాత్రమే. ఎవరు ఎంత మంది దేవుళ్లను కొలిచినా, అంజన్నను కొలువకుండా ఏ ఒక్కరూ వుండరు. ఆంజనేయ స్వామి అంటే దెయ్యాలు, భూతాలు కూడా పారిపోతాయంటారు. భయపడి దాక్కుంటాయంటారు. అంతటి మహిమాన్విత అంజన్న సన్నిధిలో అక్రమాలు జరగడం విడ్డూరం. అంజన్న సన్నిధిలో ఉద్యోగుల్లో భయం లేకపోవడం గమనార్హం. అంతెందుకు అమెరికా అధ్యక్షుడుగా పనిచేసిన బరాక్ ఒబామా కూడా ఎప్పుడూ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ఎప్పుడూ తన కోటు జేబులో పెట్టుకుంటాడు. నిత్యం కొలుస్తుంటాడు. స్వయంగా ఆయనే ది పవర్ పుల్ గాడ్ అంటూ అనేక సార్లు చెప్పారు. ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి , సినీ నటుడు పవన్ కళ్యాణ్ తన జనసేన పార్టీ ఏర్పాటు ప్రక్రియ, రాజకీయ ప్రస్థానం ప్రారంభించారు. ఈ ఎన్నికల ముందు వారాహి వాహనానికి కూడా పూజలు కొండగట్టు అంజన్న దగ్గరే చేయించారు. ఎన్నికల ముందు వెళ్లారు. గెలిచి ఉప ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా కొండగట్టుకు వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. ఇలా కొన్ని లక్షల మంది ఏటా దర్శించుకొని, తమ బాధలు అంజన్నకు చెప్పుకొని, ఆ సమస్యలు తీరితే మొక్కులు చెల్లించుకుంటారు. ఒక్క తెలంగాణ నుంచే కాదు, ఏపి, కర్నాకట, మహారాష్ట్ర, చత్తీస్‌ఘడ్, ఒరిస్సా రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు అంజన్నను దర్శించుకుంటారు. ఇలవేల్పుగా కొలుస్తుంటారు. మరి అలాంటి కొండగట్టు అంజన్న అంటే భయం, భక్తి కేవలం భక్తులకేనా? అక్కడ పనిచేసే ఉద్యోగులకు ఆ భయం లేదు! భక్తిలేదా? అంజన్న సన్నిధిలో పని చేసుకుంటూ పెద్దఎత్తున అవినీతికి పాల్పడిన వారికి శిక్షలే లేవా? అంజన్న సొమ్మును ఇష్టారాజ్యంగా మేస్తూ వుంటే కూడా చూసుకుంటూ కూర్చుంటారా? 2014లో తెలంగాణ వచ్చిన కొత్తలో కొండగట్టు అంజన్న సన్నిధిలో పనిచేసే ఉద్యోగులలో 9 మంది అనేక అక్రమాలు చేసినట్లుగా అనేక ఆరోపణలు వచ్చాయి. అప్పుడు విజిలెన్స్ అధికారులు లెక్కలు నిగ్గు లేల్చారు. రిపోర్టు ఇచ్చారు.

**తొమ్మిది ఉద్యోగులు అవినీతికి పాల్పడినట్లు తెల్చారు. వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు.**

కాని ఆ అవినీతి అధికారులను ఎవరూ కదలింలేదు. వారిపై చర్యలు తీసుకోలేదు. అందుకు బాధ్యులు ఎవరు? గతంలోనే నేటిధాత్రి కొండగట్టు ఆంజనేయ స్వామి గుడిలో అక్రమార్కులున్నారని రాయడం జరిగింది. అంజన్న సన్నిధిలో పాతుకుపోయిన అవినీతి దుష్టగ్రహాలు అని కూడా వార్తలు ప్రచురించడం జరిగింది. కాని స్పందించిన వారు లేరు. ఇటీవల బిఆర్‌ఎస్‌కు చెందని ఓ పత్రిక వరస కథనాలు రాస్తోంది. గత పదేళ్లుగా అధికారంలో వున్నది బిఆర్‌ఎస్ పార్టీ. ఆ సమయంలో విజిలెన్స్ ఎంక్వైరీ జరిగినా, అవినీతి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని చెప్పినా, జాప్యం చేసింది ఎవరు? అలసత్వం వహించింది ఎవరు? నిర్లక్ష్యంగా పదేళ్లపాటు ఉద్యోగులను వదిలేసిందెవరు? అవినీతి ఉద్యోగులను కాపాడిందెవరు? లక్షల్లో అవినీతి చేసిన ఉద్యోగులను ఉద్యోగాల నుంచి తొలగించకుండా కాపాడింది బిఆర్‌ఎస్ నేతలు కాదా? ఆనాడు నేటిదాత్రి రాసిన కథనాలు వాళ్లు చూడలేదా? అయినా ఎందుకు ఉపేక్షించారు. అవినీతి ఉద్యోగులను ఎందుకు వెనకేసుకొచ్చారు. తూతూ మంత్రంగా ఓ ముగ్గురు ఉద్యోగులను ట్రాన్స్‌ఫర్ చేసి, మళ్లీ కొండగట్టులో తిష్టవేయడానికి సహాకారం అందించిందెవరు? బిఆర్‌ఎస్ నేతలు కాదా? కొండగట్టు అంజన్న సన్నిధిలో బస్సు ప్రమాదం జరిగి 51 మంది భక్తులు చనిపోయిన నాడు కూడా కనీసం ప్రగతి భవన్ దాటకుండా, వారిని పరామర్శించని కేసిఆర్ ఏనాడైనా అవినీతి అధికారులు గురించి పట్టించుకున్నాడా? కొండగట్టు ఆలయ అభివృద్ధికి పాటుబడ్డారా? అయ్య అట్ల..కూతరు ఇట్ల అన్నట్లు...కొండగట్టు అంజన్నను ఇలవేల్పుగా కొలిచే కవితకు అక్కడి ఉద్యోగుల అవినీతి కనిపించలేదు. ఎవరూ చెప్పగా వినలేదా? నేటిధాత్రిలో అప్పట్లోనే వచ్చిన కథనాలు చూడలేదా? కొండగట్టు అంజన్న ఆలయంలో అవినీతి ఉద్యోగుల గురించి ప్రపంచమంతా కోడై కూసినా కవితకు వినిపించలేదు. చిత్తం శివుని మీద భక్తి జోళ్ల మీద అన్నట్లు కవిత కేవలం రాజకీయం కోసమే పూజలు చేయించేదా? పదే పదే అంజన్న సన్నిధిలో అనేక హెూమాలు, యజ్ఞాలు చేయించేదా? అవుననే అనాల్సి వస్తుంది. అలా లేని భక్తిని నటించి, తన రాజకీయ పబ్బం కోసం పాకులాడడం వల్లనే ఇప్పుడు ఆమె పరిస్థితి జైలు దాకా వెళ్లింది. గతంలోనే జరిగిన సంఘటనలు వెలుగులోకి వచ్చిన వెంటనే ఆమె స్పందించి దేవాలయంలో అక్రమార్కులు లేకుండా చేస్తే ఎంతో మంచి పేరు వచ్చేది. దేవుడి ఆశీస్సులు కూడా వుండేవి. కాని దేవుడినే మోసం చేస్తున్న వారితోనే ఆమె కైంకర్యాలు నిర్వహించే పనిచేయడమే ఆమెకు పాపం చుట్టుకున్నదని భక్తులు కూడా అంటున్నారు. నిజానికి ఏ ప్రభుత్వం వున్నా అవినీతి అధికారులను ఉపేక్షించడం అన్నది తప్పు. గతంలో ఈ తొమ్మిది అవినీతి ఉద్యోగులను వెంటనే తొలగిస్తే, ఇతర ఉద్యోగులకు భయం వుండేది. ఎంత పెద్ద తప్పు చేసినా, అవినీతికి పాల్పడినా తమ ఉద్యోగాలుకు ఢోకా వుండదన్న నమ్మకం వారికి ఎలా కలిగింది.

**కనీసం దేవుని సొమ్ము తినకూడదన్న కనీస ఇంగితం వారిలో ఎలాగూ లేదు.**

వారికి జ్ఞానోదయం చేసేవారులేరు. తెలియక తప్పు చేస్తే క్షమించొచ్చు. కాని తెలిసి తెలిసి తప్పులు చేసేవారిని ఉపేక్షించినా, రక్షించడం కూడా తప్పే. గతంలో వారికి శిక్ష పడలేదు. అందుకే అదే అక్రమార్కులు పదే పదే తప్పులు చేస్తున్నారు. లక్షల రూపాయలు దిగమింగుతున్నారు. ఆ ఉద్యోగులు అవినీతి పరంపర కొనసాగుతూనే వుంది. గతంలో వేసిన విజిలెన్స్ రిపోర్టు అంటే కూడా వారికి భయం లేకపోవడం మూలంగానే పదే పదే సొమ్ము దిగమింగుతున్నారు. భక్తులు ఎంతో భక్తి పారవశ్యంతో స్వీకరించే ప్రసాదంలో కూడా అవినీతి చేస్తున్నారంటే అంతకన్నా దుర్మార్గులు ఎవరైనా వుంటారా? అలాంటి వారిని ఉపేక్షిస్తారా? దేవుని సన్నిధిలో వున్న కాటేజీల సొమ్ముకూడా తింటున్నారు. ఆఖరుకు ఇష్టాను సారం కాంట్రాక్ట ఉద్యోగుల నియామకాలు, వారికి చెల్లించే జీతాలకు లెక్కలేకుండా అంజన్న సొమ్మును దిగమింగుతుంటూ చూసింది గత పాలకులు. అందుకే కొత్త ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదయ శాఖ మంత్రి కొండా సురేఖ స్పందిచాల్సిన అవసరం వుంది. గత పాలకులాగా వదిలేయకండి. అంజన్న ఎంత పవర్ ఫుల్ దేవుడో తెలిసి కూడా తప్పులు చేసేవారిని క్షమించొద్దు. భక్తుల నమ్మకాన్ని వమ్ముచేయొద్దు. భక్తుల విశ్వాసాలను పలుచన చేయొద్దు. ఏపిలో ఏం జరిగింది. తిరుపతి వెంకన్న స్వామి సన్నిధిలో జగన్ ప్రభుత్వం చేసిన అపచారాల మూలంగా జరిగిందేమిటో చూశాం. అంతెందుకు తెలంగాణలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం, కేసిఆర్ ఓడిపోవడం, కవిత రాజకీయ జీవితం పతనం వంటివి కూడా అంజన్న ఆగ్రహంలో భాగాలుగానే చూడాలి. అవి చూసైనా కొత్త ప్రభుత్వం కళ్లు తెరవాలి. అక్రమార్కులను వెంటనే శిక్షించాలి. వారు చేసిన అవినీతిని కక్కించాలి. దేవాదాయశాఖలో పనిచేస్తూ, దేవుడి సొమ్మును దిగమింగేవారిని కఠినంగా శిక్షించాలి. లేకుంటే భక్తుల మనోభావాలు దెబ్బతింటాయి. వారు పెట్టే శాపాలు కూడా పాలకులకు తగుతుంటాయి. అంజన్న దర్శనానికి వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాల్సిన ఉద్యోగులు, అంజన్నకు శఠగోపం పెట్టేందుకు మాత్రమే పనిచేస్తే వాళ్ల సేవలు ఎందుకు? వాళ్లకు అంజన్న సన్నిధిలో కొలువులెందుకు? ముఖ్యమంత్రిరేవంత్‌రెడ్డి వెంటనే స్పందిస్తే అంజన్న ఆశీస్సులు కూడా అందుతాయని భక్తులంటున్నారు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999